

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 25 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 21




## ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత

# మా ప్రభుత్వానిదే

గడిచిన రెండేళ్లలో ఎన్నో పథకాలు అమలు చేశాం

రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధి

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జిల్లా కేంద్రంలో ఘనంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ అభినందన సభ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్:ఎస్సి వర్గీకరణ చేసిన గణత మా ప్రభుత్వానిదేనని గడిచిన రెండేళ్లలో ఎన్నో పథకాలు అమలు చేశామని మార్పు కోసం నిరంతరం కష్ట పడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో ఎస్సి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన దళిత మేధావుల, మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ అభినందన సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని డా బిఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు మిగతా 2లో..

## ప్రకృతి పూజ....

# గొప్ప సంస్కృతి

బల్దియాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సంస్కృతి... సంప్రదాయాలకు ప్రత్యేకగా నిర్వహించే పండుగ బతుకమ్మ అని... ప్రకృతిని పూజించడం ఈ పండగలో గొప్పతనం అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు జిడబ్ల్యుఎంసి ప్రాంగణంలో సాయంత్రం ఘనంగా జరిగాయి. వేడుకల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ మిగతా 2లో..



5 లో

## గాయత్రి మాతగా శ్రీ భద్రకాళి అమ్మ వారు

అమ్మ వారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

## పరిశోధనాత్మక కథనాలపై దృష్టి సారించాలి



7 లో

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఇళ్ల స్థలాలపై సాంకేతిక సమస్యను పరిష్కరిస్తాం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



5 లో

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

# ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత మా ప్రభుత్వానిదే



మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా దండు రమేష్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 2 సంవత్సరాల్లో అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని తెలిపారు. ఇంకా రానున్న మూడు సంవత్సరాలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఎస్సి వర్గీకరణ చేసిన మొట్ట మొదటి ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఆలోచన ఆచరణలో పెట్టేందుకు న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.3 వేల కోట్ల భారం పడుతున్నా సంపన్నులు తినే సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సులో ప్రయాణం చేసే హక్కు కల్పించామని, దానిపై అసత్య ప్రచారం చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ,సన్న బియ్యానికి బోనస్ ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మొద్దని సూచించారు. బైపాస్ సాధించినందుకు, పంట కాలువల నిర్మాణానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ను అభినందించారు. సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్ ఇచ్చామని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేస్తున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని 3 సంవత్సరాలలో రానున్న ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. అంబేద్కర్, ఎస్టీ కమ్యూనిటి హాలు, డా బిఆర్ అంబేద్కర్, పూలే కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.భూపాలపల్లి పట్టణం సుందరీకరణకు ప్రణాళికా బద్ధం గా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోరాటాల్లో ముందుకు నడిచిన వ్యక్తి దండు రమేష్ అని తెలిపారు. పదింతలు ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి మీ ఆశీస్సులు ఉండాలని తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం 21 నెలల కాలంలో రోజుకు 18 గంటలు పని చేస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలపడానికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.21 వేల కోట్లతో 26 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేశామని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న అప్పులకు వడ్డీలు కడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఉచిత



విద్యుత్, ఉచిత బస్సు, రైతు భరోసా, సన్న బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు విజయ వంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. దళితులకోసం రాజీవ్ యువ వికాసం ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం అప్పుల పాలు చేశారని,గత ప్రభుత్వ హయాంలో అన్ని పథకాలలో అవినీతి జరిగిందని తెలిపారు.దళిత బిడ్డకు ప్రధాని పదవి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని,రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు ప్రతి నాయకుడు కష్టపడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జిల్లాను అభివృద్ధి చేయాలని కోరుతున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ విస్తరణకు నిధులు ఇప్పించాలని, 5 కోట్లతో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని కోరారు. గిరిజనుల కోసం 50 లక్షల తో భవనానికి నిధులు, మంజూరు చేయించాలని కోరారు. 500 కోట్లతో త్వరలో బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 670 కోట్లతో భూపాలపల్లి నుండి గూడెప్పాడు వరకు 4 వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరాయినట్లు తెలిపారు.ఎస్సి కార్పొరేషన్ చైర్మన్



ప్రీతం మాట్లాడుతూ స్కిల్, క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత దేశంలో ఎక్కడా లేదని ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎస్సి కార్పొరేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాలు ఇస్తున్నామని తెలిపారు. దళితులను లక్షాధికారులను చేసే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

మహాత్మా గాంధీ జాతీయ

ఉపాధిహామీ పథకం రాష్ట్ర సభ్యులు దండు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ, సహకార సంఘాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి పూజ... గొప్ప సంస్కృతి

మొదటి పేజీ తరువాయి..

దేవాదాయ శాఖ కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు, మహిళ ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని తంగేడు పూలు, గునుగు పూలు, బంతిపూలు, చామంతులతో అందంగా పేర్చి మహిళలందరితో ఒక చోట కూడి చప్పట్లతో నృత్యాలు చేస్తూ సందడి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మన వరంగల్ పట్టణంలో – చారిత్రక వెయ్యి స్తంభాల గుడి నుండి ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు.ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ.. ఓరుగల్లు గడ్డ మీద నుంచి రాష్ట్ర స్థాయి ప్రారంభోత్సవంగా జరపడం ప్రతి వరంగల్ వాసికి గర్వకారణమని అన్నారు.బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదని...ఇది ఆడబిడ్డల ఆశయాల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ, భూదేవికి సమర్పించే నైవేద్యమని అన్నారు. 'బతుకు చైతన్యం – బతుకమ్మ ఆరాధనం' అన్నట్లుగా, ఇది తెలంగాణ ఆడబిడ్డల గొంతులో ఊసెత్తే ఉయ్యాల పాట అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఈ పండుగను పల్లె నుంచి నగరం దాకా ఒకే ఉత్సాహంతో జరపాలని,మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 30 వరకు వేడుకలను మరోసారి లోకానికి చాటి చెప్పే విధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సంప్రదాయం ఆధునికతల మేళవింపుగా, సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా, సకల జనుల సమ్మేళనంతో అంగ రంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను



నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మంత్రి ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా వరంగల్ మహా నగర ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, పండుగలకు పెద్దపీట వేయడం సంతోషం అన్నారు.



తెలంగాణ సంస్కృతికి ప్రతీక, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరినీ ఏకం చేసిన పండగ బతుకమ్మ అని అన్నారు. సద్దుల బతుకమ్మ ఆడుకోవడానికి మహిళలకు ఇబ్బందులు కలుగకుండా బల్దియా తరపున లైటింగ్, డస్టింగ్, బతుకమ్మ విగ్రహాలకు కలరింగ్ తదితర అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. దీనితో పాటుగా దసరా ఉత్సవాలకు కూడా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని అన్నారు. మహిళలకు ప్రకృతికి, పూలకు ముడిపడే పండుగ బతుకమ్మ అని అన్నారు. మన పండుగ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక పని తొమ్మిది



రోజులపాటు ఆడబిడ్డలు అందరూ కలిసి తీరక్క పూలు బతుకమ్మలుగా పేర్చి ఆడుకునే గొప్ప పండుగ అన్నారు.రంగురంగుల పూలతోనే బతుకమ్మను చేసుకొని గౌరమ్మను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది అని అన్నారు. మన పూర్వీకులు మనకు ఇచ్చే సంప్రదాయంలో పూలను చెరువులో నిమజ్జనం చేయడం వల్ల నీటిలోని కలుషితాలు పోయి శుభ్రమవుతు ఒదన్నారు. జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో బతుకమ్మ పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, పరిశుభ్రత, భద్రత, రవాణా – ముందస్తు ప్రణాళికలతో అమలు చేస్తూ, మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసిన కార్పొరేటర్లు, ఉద్యోగులందరికి అభినందనలు తెలియ చేశారు.



జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొని గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# వరి ధాన్యం సేకరణకు పకడ్బందీ గా చర్యలు చేపట్టాలి



వరంగల్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: 2025-26 వానాకాలం సీజన్లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీక్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పు డు ఓ.పి.ఎం.ఎస్లో నమోదు చేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు జరగకుండా, జాగ్రత్త పడాలన్నారు. శుభ్రపరచిన ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ




శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావు గా కొనసాగించాలన్నారు.సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, డీఎస్ వో కిష్టయ్య, పౌర సంబంధాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కో-ఆపరేటివ్ నీరజ, ఏ డి ఏ దామోదర రెడ్డి, ఐకెపి, సహకార శాఖల సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్యం రాజగోపాల్

శాయంపేట, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లాలో ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 27 శనివారం రోజున జరిగే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి వైద్యం రాజగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మండల శాఖ, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పోటీ చేసి విజయం సాధించాలని సూచించారు. ఈనెల 27 శనివారం రోజున జరిగే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉదయం 9 గంటలకు ఏకశిలా పార్కు నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతి వేడుకలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి బాసని బాలకృష్ణ, మండల అధ్యక్షులు వంగరి సాంబయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బాసవి ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు బాసని శాంత, ప్రధాన కార్యదర్శి మంత్రి రమేష్ బాబు, నాయకులు చిందం రవి, దిడ్డి ప్రభాకర్, తుమ్మ ప్రభాకర్, మామిడి మారుతి, బాసని నవీన్, గొట్టిముక్కుల చక్రపాణి, బూర లక్ష్మీనారాయణ, బాసని వెంకటపతి, గొట్టిముక్కల రమేష్, దాసరి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు తల్లిపాలు శ్రేష్ఠమైనవి



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య): పోషణ మాసంలో బాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లులకు, కిశోర బాలికలకు,బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ,డిడబ్ల్యు వో ఫ్లోరెన్స్ ముఖ్య అతిథులుగా పాల్గొని పిల్లలకు తల్లి పాలు శ్రేష్టమైనవని తల్లులకు వివరించారు.అలాగే కిశోర బాలికలకు రక్త హీనత, జరిగే లైంగిక దాడులు ,విద్యా, హైజిన్, చేతులు శుభ్రంగా కడగడంపై అవగహన కల్పించారు. అదేవిధంగా బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ,సూపర్వైజర్ సంధ్యారాణి,అంగన్వాడీ టీచర్లు లలిత,లిఖిత, రాణి,రాణి, సునీత, పభ, సరోజ,స్వరూప,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న హనుమకొండ జిల్లా కోర్టులో వాహనాల పార్కింగ్ లైసెన్స్ వేలంపాట

వరంగల్ లీగల్: సెప్టెంబర్ 24: మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణంలో సైకిల్, స్కూటర్,కార్ పార్కింగ్ స్టాండ్ నిర్వహించే నిమిత్తం లైసెన్స్ మంజూరు చేయడానికి వేలం పాటను ఈనెల 27న (శనివారం) సాయంత్రం 4.00 గంటలకు హనుమకొండ ప్రధాన జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అజీమ్ బుధవారం తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలనుకునే వ్యక్తులు తప్పని సరిగా రూ.1,000/- (వెయ్యి రూపాయలు మాత్రమే) మొత్తాన్ని సూపరింటెండెంట్ (అకౌంట్స్), ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, హనుమకొండ వద్ద ఈ నెల 27న సాయంత్రం 3.00 గంటలలోపు డిపాజిట్ చేసి అర్హత పొంది ఉండాలన్నారు. ఔత్సాహికులు పూర్తి వివరాల కోసం హనుమకొండ జిల్లా కోర్టు వెబ్ సైట్ ను చూడవచ్చని అజీమ్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ




నల్లబెల్లి , సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ కి చెందిన మందల అజయ్ వర్ధన్ కు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 14 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుటుంబ రఘుపతి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ పార్కింగ్ ప్రెసిడెంట్ కొడపాక పోశాలు , గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు

## కట్లపాము కాటు వేసి మహిళా మృతి



వెంకటాపురం,నూగూరు సెప్టెంబర్ 24, సూర్యమేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం పంచాయతీ పరిధి లోని కలిపాక గ్రామంలో కట్లపాము కాటు వేసి మహిళా మృతి చందడం జరిగింది ఇంట్లో నిద్రిస్తున్న మిడెం లక్ష్మి (55) అనే గిరిజన మహిళను బుధవారం వేకువ జామున కట్ల పాము కాటు వేసింది. ఏదో కరిచిందని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఆమెను వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు డ్యూటీ లో ఉన్న వైద్యాధికారి నిర్ధారించడం జరిగింది.

## దేశసేవలో భాగస్వామ్యమే ఎన్.ఎస్.ఎస్ లక్ష్యం




గీసుగొండ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థులను దేశసేవలో భాగస్వామ్యం చేయడమే జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఏర్పాటు లక్ష్యమని ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్ట్ లెంట్ కల్నల్ డాక్టర్ సదానందం అన్నారు.బుధవారం లాల్ బాహాదుర్ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవం ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.ఎ.రాఘవేందర్ రెడ్డి,ఉమ్మగొని శ్రీని వాస్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభా గాధిపతి రమణారెడ్డి,క్రీడా డైరెక్టర్ రాజు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలల్లోని ప్రీ ప్రైమరీ విభాగం లో బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 12 మండలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుటకు ప్రభుత్వం అనుమతించినందున పాఠశాలలో బోధకులుగా, ఆయాగా రెండు పోస్టులు మంజూరు చేశారని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు లు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ కు కనీస అర్హతగా ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హతలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. బోధనలో పూర్వ అనుభవం కలవారికి వితంతువులు కు ప్రత్యేక వెయిటేజ్ ఇవ్వబడుతుందన్నారు. ఆయా పోస్ట్ కు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, జిల్లాలోని సంబంధిత మండలానికి చెందిన గ్రామపంచాయతీ పరిధిలో నివాసం కలిగి స్థానికత పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరాల వయసు నుండి 44 సంవత్సరముల మధ్య వయసు కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుందన్నారు. నియామకాలు పూర్తిగా తాత్కాలికమని గౌరవ వేతనం గా ప్రతి విద్యా సంవత్సరానికి 10 నెలలు మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు.బోధకులకు 8వేలు, ఆయా లకు 6వేలు గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈనెల 24వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి దరఖాస్తులను అక్టోబర్ 4వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు.

## కేశవాపూర్ లో వ్యక్తిపై వానర దాడి చెవి కొరికి పట్టుకొని వెళ్లి



వెంకటాపూర్(రామప్ప) సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో బుధవారం కోతులు బీభత్సం సృష్టించాయి. కేశపూర్ గ్రామానికి చెందిన అవుసలి రాజు 35 సంవత్సరాలు తన ఇంటి ముందు పని చేస్తుండగా ఒక్కసారిగా కోతి తనపై దాడి చేసిందని దాడిలో తన ఎడమ చెవిని కొరికి పట్టుకొని వెళ్లిందని సదరు కోతి బాధితుడు రాజు వాపోయాడు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు బాధితుడుని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు.

# ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ , సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ( ఏ టి సి ) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు.







భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీ కి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ జి. సక్రు, తదితరులు పాల్గొన్నారు.

## కోకో పిట్ యూనిట్ ను సమర్థవంతం గా నిర్వహించాలి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### బాలసముద్రం లోని కంపోస్ట్ యూనిట్ కేంద్రం లో క్షేత్ర స్థాయి లో పరిశీలన

వరంగల్ టౌన్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: కోకో పిట్ యూనిట్ ను సమర్థవంతం గా నిర్వహించేలా చూడాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా పరిధి 30వ డివిజన్ లోని బాల సముద్రం కంపోస్ట్ యూనిట్ కేంద్రం, స్విమ్మింగ్ పూల్ ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పూల వ్యర్థాలతో కంపోస్టు తయారీ వర్మీ కంపోస్ట్ యూనిట్ పరిశీలనతో పాటు డిఆర్ సి సెంటర్ ను సందర్శించారు. వర్మీ కంపోస్ట్ కేంద్రంలో కొనసాగుతున్న కొకో పిట్ యూనిట్ ను సమర్థవంతంగా నిర్వహించడం లేదని సిబ్బందిని మార్చాలన్నారు. 30 వ డివిజన్ బాలసముద్రం ప్రాంతం లో కలియ తిరిగి అక్కడే ఉన్న స్విమ్మిం గ్ పూల్ ప్రాంతం లో పరిశీలించిన కమిషనర్ స్థానికంగా ఉన్న జవాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ ల పనితీరు బాగాలేదని స్వీపింగ్ సరిగా చేయలేదని, చెత్త సేకరణ సమయం లో చెత్త ను తొలగించలేదని వెంటనే జవాన్ పై చర్యలు తీసుకొని మార్చాలని సిఎం హెచ్ వో ను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమం లో సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ



## ఘనంగా బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, జిల్లా లో ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించడం కోసం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుండి 30 వరకు తెలంగాణ ఆడపడుచుల పండగ బతుకమ్మ వేడుకలు అధికారికంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఆడే ప్రదేశాలు చెరువులు కుంటలు దేవాలయాలు తదితర ప్రదేశా లలో ప్రభుత్వం సూచించిన ప్రకారం విద్యుత్ కాంతులతో సకల ఏర్పాట్లను చేయాలని సంబంధిత మున్సిపల్, పంచాయతీరాజ్, అన్ని విభాగాల సిబ్బందిని ఆయన ఆదేశించారు. దుర్గామాత విగ్రహాల నిమజ్జనం కోసం సూచించిన ప్రదేశాలలో క్రేన్స్ లైటింగ్ శానిటేషన్ రక్షణ( బందోబస్తు)



ఏర్పాటు చేయాలని, మహిళలకు వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.స్త్రీ శిశు సంక్షేమ, మహిళా భద్రత, సఖి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మెప్మా, స్వయం సహాయక బృందాలు, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ తదితర విభాగాల సంక్షేమ పథకాలు అమలు ప్రదర్శన ద్వారా బతుకమ్మ ఆటలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత విభాగాలను ఆయన ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు తదితరులకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని ప్రతి ఒక్కరినీ స్వచ్ఛంద సంస్థలను అన్ని వర్గాల వారిని ఈ వేడుకలలో భాగస్వామ్యులను చేయాలన్నారు.కలెక్టరేట్లోని అన్ని విభాగాల వారు పక్కా ప్రణాళికతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు.జిల్లాలోని తెలంగాణ సాంస్క ృతిక సారధి సభ్యులచే ఇతర కళాకారులచే సాంస్క ృతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఆర్ఓ



పి.రాజేంద్రప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, అని విభాగాల జిల్లా అధికారులు, సెక్షన్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



హనుమకొండ సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారులు, పరిపాలన సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సతీమణి డాక్టర్ దీప్తి మరియు కుమార్తెతో కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మహిళ పోలీస్ సిబ్బందితో కలిసిబతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, తోటి సిబ్బందిని ఉత్సాహపరుస్తూ పోలీస్ కమిషనర్ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు వరంగల్ పోలీస్ కమిషనర్ దంపతులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీలు రవి, సురేష్ కుమార్,



శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, అంతయ్య, సురేంద్ర, ఆర్. ఐలు సతీష్, చంద్రశేఖర్, స్పర్శన్ రాజ్, శ్రీధర్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గాయత్రి మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు

### అమ్మ వారిని దర్శించుకున్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్, శ్రీ భద్రకాళి అమ్మ వారు బుధ వారం గాయత్రి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశ రన్నరాత్రులు బుధవారం నాటికి మూడవ రోజుకు చేరు కున్నాయి. ఉదయం 4 గంట లకు నిత్యహ్నికం నిర్వర్తించి న అనంతరం దేవాలయ అర్చకులు అమ్మ వారిని గాయత్రి మాతగా అలంకరించారు. అమ్మ వారికి ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ, సాయంకాలం మహిషసుర మర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవలో పూజారాధానలు అంగ రంగ వైభవంగా నిర్వహిం చారు. అమ్మ వారిని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకున్నారు.


# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూర్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర కేంద్రంలోని ప్రజా భవన్ లో ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ శ్రీధర్ కు వినతిపత్రం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనం 19000 లు వర్తింపజేయాలని ఆపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 30 శాతం పిఆర్సి అమలు చేయాలన్నారు.గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వాటర్ మాన్ కారోబార్ డ్రైవర్ సిఫార్సులు బిల్ కలెక్టర్లు తదితరుల వర్కర్స్ తమ హోదాను తీసేసి మల్టీపర్పస్ వర్కర్లుగా 2019 నుంచి గుర్తిస్తూ అందరికీ ఒకే విధంగా రూపాయలు 8500 వేతనాలు ఇస్తూ చట్టం ప్రకారం వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని ప్రభుత మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.సుప్రీం కోర్టు హైకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు పిఆర్సి కమిషన్ సూచించిన ఈ విధంగా కనీస వేతనం 19,000 లు బేసిక్ వేతనాలు గా నిర్ణయించి వీటిపై 30 శాతం పిఆర్సి అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి అమలు చేసీ వివిధ డిపార్ట్మెంట్ లింకు జీవోలు జారీ చేస్తుంది కానీ గ్రామపంచాయతీ వర్కర్స్ కు పిఆర్సి అమలు చేస్తున్నట్టు నేటికి ప్రకటించలేదని రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ జీవో 60 ప్రకారం అయినా ప్రస్తుతం గ్రామపంచాయతీ



వర్కర్స్ వివిధ కేటగిరీలో విభజించి కొత్త వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేటగిరి 1 ప్రకారం 15600, కేటగిరి 2 ప్రకారం 19500, కేటగిరి 3 ప్రకారం 22760, రూపాయలు చెల్లించాలన్నారు. గ్రామపంచాయతీ లో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. పనిచేస్తూ చనిపోతే ఆ కుటుంబాలకు గ్రట్యుటీగాని ఇన్సూరెన్స్ కానీ అమలు కావడం లేదు తక్షణమే ఇన్సూరెన్స్ అమలు చేయాలి కార్మిక హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని అన్నారు. స్పందించిన ప్రజా పాలన భవనం ఇంచార్జ్ చిన్నారెడ్డి శ్రీధర్ సార్లు పెండింగ్ మూడు నెలల వేతనాలను దసరా పండుగలోపు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అరుణ్ కుమార్,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏదుట్ల కుర్మయ్య రాష్ట్ర నాయకులు గుండాల సోమనర్సయ్య సుబ్బయ్య సుశాంత్ గట్టమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.






## తొర్రూర్ లో ఘనంగా సత్యశోధక్ సమాజ్ 152వ అవిర్భావ దినోత్సవం



తొర్రూర్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): సత్యశోధక్ సమాజ్ 152వ అవిర్భావ దినోత్సవాన్ని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరు బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు. వారు కుల వివక్షత, లింగ అసమానతల నిర్మూలన కోసం చేసిన పోరాటం నేటికీ ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 79 సంవత్సరాల అనంతరమూ భారత సమాజంలో కుల వివక్షత, పరువు హత్యలు, సామాజిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. సమానత్వం, న్యాయం కోసం కమ్యూనిస్టు విప్లవ పార్టీల ద్వారానే నిజమైన మార్పు సాధ్యమవుతుంది, అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు జ్యోతిరావు – సావిత్రిబాయి ఆదర్శాలను అనుసరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడతామని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిర్రా యాకన్న ఎఐకెఎంఎస్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు, (ఐఎఫ్టీయూ డివిజన్ కార్యదర్శి) ఎస్కె సాజన్ పాషా, దొనికే ఎల్లయ్య, రాములు, సంపతు నాగమ్మ, ఉపేంద్ర, కొమరయ్య, దేవా, యాకమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇబ్బందులు పడుతున్న12 వార్డు ప్రజలు

తొర్రూరు సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): పట్టణ కేంద్రంలోని స్థానిక 12వ వార్డు పరిధిలోని బ్యాంకు శంకర్ గల్లీలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. స్థానికులు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికి రోడ్లపైకి మురుగు నీరు చేరుతుందని, సిసి రోడ్ల నిర్మాణ చేపట్టకపోవడం వల్ల రోడ్లపై గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పని మార్లు మున్సిపల్ శాఖ సిబ్బందికి లిఖితపూర్వకంగా వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానిక వార్డు ప్రజలు తీవ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెండెం వెంకన్న, జలగం రామ్మూర్తి జలగం శ్రీనివాస్, రమేష్, ఉప్పలయ్య, కోటి, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



తాడ్వాయి సెప్టెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య మండలంలోని మేడారం గ్రామానికి చెందిన మండపు లక్ష్మి రాజును బుధవారం గ్రామపంచాయతీలో గ్రామ పెద్దలు,యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన లక్ష్మీరాజుకు ఆర్థిక సహాయం అందించేందుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించాలని పట్టుదలతో చదువుకుంటూ ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణం అని వారు అన్నారు. ప్రతి విద్యార్థి కూడా అతన్ని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలను సాధించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో నాయకపోడు సేవ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు గుండ్ల రాజు, సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన స్వామి,రానా రమేష్,మాజీ సర్పంచ్ చీడం బాబూ రావు,కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ జిల్లా కార్యదర్శి పీరీల వెంకన్న,ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్ కుర్సం రవి,ఆలం అర్జున్, పీరీల వినోద్,డబ్బా సాంబాశివారావు, ఆలం సుదీర్, మాదరి కేశవరావు, అట్టం రమేష్ ,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనాత్మక కథనాలపై దృష్టి సారించాలి



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్: జర్నలిస్టులు పరిశోధనాత్మక కథనాలపై దృష్టి సారించాలని వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జర్నలిస్టుల ఇండ్ల ,హెల్త్ కార్డుల సమస్యలపై నెలకొన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు వెల్లడించారు.బుధవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లందు క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) 3వ మహాసభ సీనియర్ జర్నలిస్టు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిజం సమాజంలో గౌరవప్రదమైన వృత్తని, ప్రజాస్వామానికి నాలుగో స్తంభంగా జర్నలిజం పిలువ పడుతుందని అన్నారు . స్వాతంత్ర పోరాటంలో గాంధీ లాంటివారు పత్రికలు స్థాపించి జర్నలిజం ద్వారా ప్రజలలో మార్పు తీసుకువచ్చారని, అలాంటి ప్రతిష్టాత్మకమైన వృత్తిలో జర్నలిజం సమాజాన్ని మేలుకొలపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సోషల్ మీడియా యుగం నడుస్తుందని, జర్నలిస్టులు టెక్నాలజీని ఒక విప్లవాత్మక శక్తిగా మార్చాలని ఆలోచనతో ఉన్నప్పటికీ పెన్ను విలువ ఎప్పటికీ తగ్గదని వెల్లడించారు. అసలు సిసలైన వార్తలు రాసి జర్నలిస్టులు సమాజం లోని రుగ్మతలను రూపుమాపాలని, ప్రభుత్వాలకు మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు పరిశోధనాత్మక వార్తలు రాసి శాస్త్రీయమైన సాంకేతికని జోడించి ప్రజలకు మేలు చేకూర్చేలా చూడాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే ఒక పరిష్కారం కనుగొనే దిశగా ప్రభుత్వ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పై సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎలా అధిగమించాలని విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత ప్రభుత్వం దృష్టి సారించిందని చాలామంది జర్నలిస్టులకు ఆరోగ్యంపై సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి అవసరమైన నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్టు లకు అవసరమైన ఇండ్ల స్థలాల కేటాయింపుపై ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి తో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. జర్నలిస్టులు సమాచారం సేకరించడంలో, నివేదించడంలో, న్యాయంగా, ధైర్యంగా ఉండాలన్నారు. నిరంతరం సత్యాన్ని అన్వేషించాలని ఎమ్మెల్యే జర్నలిస్టులకు సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మెడిక్లన్ హెల్త్ పాలసీ తో మెరుగైన వైద్య సేవలు అందేవని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెల్త్ కార్డుల వలన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. ఉద్యోగుల మాదిరిగా కొత్త హెల్త్ స్కీమును జర్నలిస్టులకు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణాలు పై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో 16 రాష్ట్రాలలో జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ స్కీమ్ అమల్లో ఉందని, మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, తెలంగాణ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, తాటికొండ కృష్ణ ,రాష్ట్ర కార్య దర్శిలు చంద్రశేఖర్, రఘు ,బిక్షపతి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

### నూతన కమిటీ ఎన్నిక



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా 3వ మహా మహాసభలలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా ఎర్రం సతీష్ కుమార్, కార్యదర్శిగా గుజ్జ సారేశ్వర్, కోశాధికారిగా మండల రాంబాబు తో పాటు, ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలుగా టి. దుర్గయ్య, సామల ధనుంజయ, సుంకరి శ్రీధర్, స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా చింతల కుమార్ యాదవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా కొలుగూరి సంజీవరావు, లతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఎండి రహీం, నామాల రమేష్, కాట్రేవుల లచ్చయ్య, అంగడి గణపతి తదితరులు ఎన్నికయ్యారు.

### తెలంగాణ బ్రాడ్ క్యాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఎన్నిక

తెలంగాణ బ్రాడ్ క్యాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ టీబీజేఎ జిల్లా అధ్యక్షులుగా ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా బండి కమలాకర్, జిల్లా ఉపాధ్యక్షులుగా బొంగోని తిరుపతి, కోశాధికారిగా ఏనుగుల భాస్కర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా రొంటాల శంకర్, లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# పెన్షన్లు పెంచకుండా మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ



పరకాల, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్, పెన్షన్లు పెంచకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఎం ఆర్ పి ఎస్, విహెచ్ పి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. బుధవారం వి కలాంగుల, చేయూత పెన్షన్ దారుల పరకాల నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి విహెచ్పిఎస్ నేత చిలుముల సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తే కనీసం పెన్షన్ పెంపు మీద గొంతు విప్పకుండా కేసీఆర్ మౌనంగా ఉండి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. పేద వర్గాలకు చెందిన బిడ్డగా పెన్షన్ దారులకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఈ పోరాటాన్ని ముందుకు నడిపస్తున్నామని తెలిపారు. వికలాంగులకు 6వేలు, వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మిగిత పెన్షన్ దారులకు 4వేలు ఇవ్వాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేస్తున్న 10 లక్షల మందికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను సాధించేంత వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. సమావేశంలో కుందుకూరి సోమన్న మాదిగ, కట్ల రాజశేఖర్ మాదిగ, ఏకు శంకర్ మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ, అంకిల్ రాజు మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మొండ్రాయి విద్యార్థి



గీసుగొండ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య)మొండ్రాయి జడ్పీహెచ్ఎస్ లో చదువుతున్న విద్యార్థి బి.రవి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ సెలక్షన్ లో 14-0 నందు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెచ్ఎం కె.విజయ,పిడి ముఖర్జీ ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం విద్యారి రవిని అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ అనుముల శ్రీలత,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారని తెలిపారు.

# ఇసుక సప్లయర్స్అసోసియేషన్ తరుపున మృతుని కుటుంబానికి సహాయం



జెడిమల్లంపల్లి, సెప్టెంబర్24( మేజర్ న్యూస్ సూర్య) మల్లంపల్లి వాస్తవ్యులు వడ్డెర కాలానికి చెందిన గొల్లెన ఐలయ్యఈ మధ్యకాలం లోఅనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ50 కేజీల బియ్యం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇసుక అసోసియేషన్ ప్రెసిడెంట్ కొంగరి ప్రకాష్ వైస్ ప్రెసిడెంట్ అల్లపు రవి ,దయ్యాల చంద్రమౌళి ఏం పెల్లి రాజు ఎం పెల్లి వినోద్,, తాళ్లపల్లి సాంబయ్య కట్ల గణపతి అయితభద్రయ్య కోడిపుంజుల రాజు బొమ్మకంటి రమేష్ జన్ను సతీష్, ఏం పెల్లి శంకర్ కట్ల లక్ష్మణ్ కట్ల సురేష్ పొడేటి కమలాకర్ కందుగుల కరుణాకర్ క్యాషియర్ చోటు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు

# అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి



**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వానాకాలం ధాన్యం కొనుగోలు, చేయవలసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సమన్వయ సమావేశం**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని పౌర సరఫరాలు, డీఆర్డీఏ, వ్యవసాయ, తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వానాకాలం ( ఖరీఫ్ సీజన్) 2025-26 లో ధాన్యం కొనుగోలు, ఏర్పాట్లను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులతో పాటు రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పచ్చిగా ఉన్న వరి పొలం హార్వెస్టరులు కోయకుండా అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు. పొలం బాగా ఉన్నప్పుడు వరి కోత ప్రారంభించే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టార్పాలిన్లు, వెయింగ్ మిషన్లు, మాయిశ్చర్ మిషన్లు, టెంట్, వాటర్, తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5నాటికల్లా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయే అన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తరలింపు విషయంలో రవాణా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాంలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూకాలకు సంబంధించి సామగ్రిని తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీ లు నిర్వహించి ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. సంబంధిత శాఖలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీ గా సాగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి మహేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎంవీఐ వేణుగోపాల్, ఎఫ్. సీ. ఐ. మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, మార్కెటింగ్ అధికారి సురేఖ, తూనికలు, కొలతలు, వ్యవసాయ అధికారులు,ఏపీఎంలు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ రవాణా పై పటిష్ట నిఘా పెట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్: యూరియా అక్రమ రవాణా పై పటిష్ట నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధ వారం ఐడిఓసీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో యూరియా సరఫరా, క్రాప్ బుకింగ్, ఉద్యాన పంటల సాగు తదితర అంశాలపై వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా సరఫరాపై టాస్క్ ఫోర్స్ టీములు పటిష్టమైన నిఘా పెంచాలని సూచించారు. మండలాల వారిగా యూరియా ఎక్కువగా విక్రయాలు జరుగుతున్న మండలాల నివేదిక అందించాలని ఆదేశించారు.పి.ఏ.సి.ఎస్ కేంద్రాల వద్ద రైతులకు సరిపడేంత యూరియా నిల్వలు ఉంచాలని స్పష్టం చేశారు. యూరియా అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని ,టాస్క్ ఫోర్స్ టీంలు ఆకస్మికంగా రిటైల్ షాపుల లో తనికీలు చేపట్టాలని,ప్రైవేటు డీలర్లు కొన్ని చోట్ల బ్లాక్ చేసే అవకాశం ఉందని పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.యూరియా కొరత లేదని, రాబోయే 15 రోజులు చాలా కీలకమని పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలని ఆదేశించారు. మొగుళ్ళ పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో గ్రీన్ ఫీల్ జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరిగిందని , భూసేకరణ చేపట్టిన భూమిలో పంటలు సాగు చేపట్టకుండా అలాగే సాగులో ఉన్న పంటలు త్వరితగతిన పూర్తి చేసేందుకు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. యూరియా నిల్వలు, విక్రయాలపై నివేదికలు ఏ రోజుకారోజు అందచేయాలని ఆదేశించారు. రైతు బీమా క్లెయిమ్స్ లో జాప్యం జరుగకుం డా సత్వరమే విచారణ చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో అవసరమైన యూరియా కొరకు నివేదికలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అదనపు సేల్స్ పాయింట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏలు, హార్టికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా**

# అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

భూపాలపల్లి జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 24 ,మేజర్ న్యూస్: ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ 2025-26 దాన్యం కొనుగోలు సంసిద్ధతపై వివిధ శాఖల విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. వరి సేకరణ కార్యకలాపాలు సజావుగా సాగడానికి అన్ని విభాగాలు పూర్తిస్థాయి సిద్ధతతో ఉండాలని ఆదేశించారు. పిపిసి ఇన్చార్జీలకు శిక్షణ కార్యక్రమాలను ఈ వారంలోపుగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఖరీఫ్ దాన్యం సేకరణ ప్రారంభానికి ముందు రైస్ మిల్లర్లు అవసరమైన బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలని స్పష్టం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

**భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని మరింత**

# వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



హసన్పర్తి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారు, ఇంకా ఎన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులపై నిబంధనల మేరకు విచారణ చేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నా యబ్ తహసిల్దార్ రహీం పాషా, గిర్దావర్ రాజేంద్ర ప్రసాద్, ఇతర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి, సెప్టెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని పెరికేడు గ్రామ పరిధిలోని గుంటూరు పల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వీరయ్య, శివరామాపురం గ్రామంలోని సుభాష్ తండా కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ వార్డ్ నెంబర్ భూక్యా సికిందర్ తండ్రి భూక్య చెంద్య నాయక్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి చిత్రపటాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు పారుపల్లి సుధాకర్ రెడ్డి, జానకమ్మ బండ తండాకు చెందిన రాందాస్ నాయక్, సూర్య తండా గ్రామానికి చెందిన మునావత్ హన్మంతు, అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుండగా బాధితులను మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, చిన్నాల రాజబాబు, గారె నర్సయ్య, జాజు నాయక్, లేతాకుల రంగారెడ్డి, చందు రాము, తదితరులు పాల్గొన్నారు.





## బండి సంజయ్ను కలిసిన భవానీ స్వాములు

రేగొండ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండలానికి చెందిన భవానీ మాల ధరించిన స్వాములు బుధవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ను కరీంనగర్లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి ఏటా కరీంనగర్ పట్టణంలోని మహాశక్తిపీఠం ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను బండి సంజయ్ ఆధ్వర్యంలో భారీగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలలో రేగొండ మండలానికి చెందిన 13 మంది భవానీ మాల స్వాములు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు బండి సంజయ్ను కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పున్నం రవి, మైస భిక్షపతి, గండి తిరుపతి గౌడ్, సామల తిరుపతి రెడ్డి, ఎల్లండి నరేష్, సామల సురేందర్ రెడ్డి, కందుకూరి కృష్ణ, దేవాకారి ప్రతాప్, శివకృష్ణ, నరసింగరావు, గంధం శ్రీను, నాగరాజులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వివేకానంద యూత్ ఆర్థిక సహాయం



రాయపర్తి,సెప్టెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యుడు గొలుసుల భాస్కర్ తండ్రి గొలుసుల ఒగ్గయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఒగ్గయ మృతి వారి కుటుంబాని కి తీరనిలోటు అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ వ్యవ స్థాపక అధ్యక్షులు డా.ముద్రబోయిన శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు చెనబోయిన కుమార్,యూత్ గౌరవ అధ్యక్షులు బోనగిరి సతీష్,క్యాషియర్ అందె వెంకటమల్లు,యూత్ ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్,కోశాధికారి కత్తి రవి,శ్రీనివాస్, సురేష్,సాగర్,విజయ్,ఉదయ్,సురేష్,సభ్యులు రాజు,శరత్ రాజు దిలీప్,రఘు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్



గోవిందరావుపేట, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన టీవీ9 రిపోర్టర్ రఘువీర్ కూతురు పూజ ఈశ్వర్ కుమార్తెకు అన్నప్రాసన సందర్భంగా ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మంత్రి సీతక్క సూచనల మేరకు ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ నాగలక్ష్మి,అనిల్ యాదవ్, యూత్ నాయకులు బండమిది అశోక్, మేడిపల్లి సుర్జిత్, సతీష్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప దేవాలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవి యాదవులకు కేటాయించాలి

### అఖిలభారతయాదవ యువజన విభాగం జిల్లా కార్యదర్శి మొర్రి రాజుయాదవ్

జెడిమల్లంపల్లి, సెప్టెంబర్24( మేజర్ న్యూస్ సూర్య)మల్లంపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం జరుగగా మొర్రి రాజుయాదవ్ పాల్గొని మాట్లాడుతూములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లో గల రామప్ప దేవాలయం ట్రస్ట్ బోర్డ్ కు చైర్మన్ గా యాదవులను నియమించాలనిఅఖిల భారత యాదవ యువజన విభాగం ములుగు జిల్లా కార్యదర్శి మొర్రి రాజుయాదవ్ ప్రభుత్వం అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ములుగుకాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయం కట్టడం వెనుకయాదవుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు ఎలాంటి శాసనాలు చూసిన గుడి నిర్మాణ సమయంలో యాదవుల పాత్ర చాలా కీలకమనేది తెలుస్తుందని పేర్కొన్నారుఅందుకోసమే యాదవ సామాజిక వర్గానికి రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి కేటాయించాలని కోరటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కొమురవెల్లి మల్లన్న, ఐనవోలు మల్లన్న టెంపుల్స్ కి కూడా ఆలయ కమిటీ చైర్మన్ గా యాదవులను కేటాయించాలని ఆయన కోరారు. వివిధ పార్టీలు యాదవులను కేవలం ఓటు బ్యాంకు గానే చూడకుండా తమతమ పార్టీలలో పనిచేస్తున్న యాదవులకు సముచిత స్థానాలు కల్పించాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం జిల్లా నాయకులు మేర్గు రాజుయాదవ్ పెంటశ్రీనివాస్ మేరుగు శ్రీను ఇమ్మడి ప్రవీణ్,బోయిని సాంబయ్యకొమ్ము అశోక్యువజనసంఘం నాయకులు ఇమ్మడినరేష్బోయినిరంజిత్ నన్నబోయిన శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు



# షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వ భూముల్లో ఆదివాసులు హక్కుదారులు



## ఆదివాసీ రైతులకు పట్టాలు మంజూరు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్

ములుగు సెప్టెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో బోదాపురం( జి) సర్వేనెం.38లో ఉన్న ప్రభుత్వ భూములు ఆదివాసీ రైతులకు పట్టాలు మంజూరు చేయాలని వెంక టాపురం మండల తహసిల్దారి కి బోదాపురం ఆదివాసులు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలపై కుటిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసీల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసులను జీవన,మరణ పోరాటంలోకి నెట్టు వేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మండలం బోదాపురం( జి) సర్వేనెం. 38 ప్రభుత్వ భూములు లో ఆదివాసి రైతులు సాగు చేసుకుంటుంటే అట్టి భూములపై ఫారెస్ట్ అధికారులతో కలిసి దౌర్జన్యంగా దుర్మార్గంగా ప్రభుత్వ ,పోడు భూముల నుంచి ఆదివాసులను తరిమి ప్రభుత్వం కుట్రపూర్తిగా లాక్కోవాలని చూస్తుందని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు భూమి,అడవి పుట్టినప్పటి నుండి ఆదివాసులు అడవిలోనే జీవిస్తున్నారు అని బలమైన సాక్షాదారాలు ఉన్నప్పుడు ఆదివాసులు అడివిలో అక్రమ చొరబాటుదారులు కాదని హక్కుదారులని ఫారెస్ట్ అధికారులు గమనించాలని అన్నారు. బోధపురం(జి)సర్వే నెం.38 లో 115 మంది ఆదివాసి రైతులు 20 సం,ల నుండి సాగు చేసుకుంటున్నారు ఆ భూములపై ఫారెస్ట్ అధికారులు ఆదివాసి రైతులను ఫారెస్ట్ భూమి అని అడ్డగించడం సరైన విధానం కాదన్నారు. ఆదివాసి రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమే కాకుండా ఆదివాసులపై దౌర్జన్యంగా అక్రమ కేసులు బనాయిస్తూ ఆదివాసులను వేధిస్తున్నారని వాపోయారు. బోదాపురం(జి) సర్వేనెం.38 ప్రభుత్వ భూములో సాగు చేసుకుంటున్న ఆదివాసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కంతి చంద్రావు, చింత సమ్మయ్య, పొడెం సత్తిబాబు, ఇర్ప శ్రీనివాసరావు, సోడి సారయ్య, పోడెం నవజీవన్ బాబు, సోడి కృష్ణ కంతి ప్రశాంత్, కట్టం సూరయ్య, కారం సురేష్, తెల్లం ఆనంద్ కుమార్, రేగ నాగేశ్వరరావు, ఆదివాసి రైతులు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారిని అర్శీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి, సెప్టెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని బురహాన్ పల్లి గ్రామానికి చెందిన గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు కప్పల అనిల్-సుప్రియ దంపతుల కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ వేడుకలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య,గ్రామపార్టీ అధ్యక్షుడు ఇంతలా వీరా రెడ్డి,రాయపర్తి పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్,ఖమ్మం సోమన్న,బానోత్ మల్లేష్,బొమ్మరబోయిన వీరన్న, బిజ్జల సోమన్న, మేకల సుధాకర్, కూస మహేందర్ బొమ్మగాని ఐలయ్య,కప్పుల సుదర్శన్,దాసరి రాజు,బాల యాకయ్య తాళ్లపెల్లి అశోక్ కన్నాల ఎల్లా స్వామి పిట్టల యాకయ్య కప్పల కుమారస్వామి,సూదుల నిఖిల్,బొమ్మరబోయిన కొమురయ్య, మేకల సుధాకర్,చిట్యాల వెంకన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



జఫర్ గడ్, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామంలో ఇటీవల రడపాక. లక్ష్మన్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్ పరామర్శించి తన సంతాపాన్ని సానుభూతిని వ్యక్తపరిచి, 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి తనవంతు చేయూతను అందించాడు. పరామర్శించిన వారిలో రడపాక.దేవదాసు .రడపాక.హరిబాబు. రడపాక.సుధాకర్, రడపాక.ఆనందం, రడపాక, ఏలీయా రడపాక, భిక్షపతి, రడపాక ఆరోగ్యం, కలకోటి.రవి, రడపాక కుమార్ తదితరులు ఉన్నారు

## అనుమతులు లేని సినిమా టాకీస్ మూసివేయాలి

### కొండేటి శ్రీకాంత్



వర్ధన్నపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి ఆవరణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సినిమా టాకీస్ ను అధికారులు వెంటనే మూసి వేయాలని వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొండేటి శ్రీకాంత్ సహ కొందరు యువకులు బుధవారం మున్సిపలిటి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా భారతీయ సినిమా థియేటర్ పేరుతో వర్ధన్నపేటలో సినిమాలు నడిపిస్తున్నాడని పిర్యాదులో పేర్కొన్నారు. సినిమా థియేటర్లో సరైన వెంటిలేషన్, స్త్రీ పురుషులకు మూత్ర శాలలు, ఫైర్ సెఫ్టీ, సిటింగ్, లైటింగ్ లాంటి ఎలాంటి వసతులు సైతం లేవని ఆరోపించారు. కొత్త కొత్తగా విడుదలైన సినిమాలు నడిపిస్తు ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీ చెల్లించకుండా ఇష్టరితిన అధిక ధరలకు రూ.300,500లకు టికేట్లు విక్రయిస్తు ప్రభుత్వానికి రావలసిన పన్నులకు ఎగనమం పెడుతు ఇష్ట రీతిగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడన్నారు. సినిమా థియేటర్ ఆవరణంలో అనుమతులు లేకుండా పార్కింగ్ పేరుతో డబ్బులు వసులు చేయడంతో పాటు క్యాంటిన్ నిర్వహిస్తు అధిక రెట్టింపు ధరలకు తినుబండారాలు, కూల్ డ్రింక్స్ అమ్ముతున్నాట్లు తెలిపారు. వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ తో పాటు సంబధిత అధికారులు తక్షనమే స్పందించి సినిమా థియేటర్ పై తనిఖీలు నిర్వహించి నిర్వహకుడు విజయ్ కుమార్ పై ప్రభుత్వాన్ని మోసం చేసినం దుకుగాను క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్థానిక యువకులు కోరారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అద్యక్షులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం బుధవారం భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్ళుతుండగా హనుమకొండ జిల్లా, దేవన్నపేట టోల్ ప్లాజా వద్ద వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తూల రవి, మండల అధ్యక్షుడు కొండేటి మధుకర్, చిలుముల నిరంజన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోషాల వెంకన్నగౌడ్, ఎస్సీ సెల్ వర్ధన్నపేట





మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతీమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించడం జరిగింది.

# మహిళల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**కోటి మంది మహిళలను**

**కోటీశ్వరులు చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం**

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**నగర మేయర్ - గుండు సుధారాణి**



గీసుగొండ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 15 వ డివిజన్ పరిధి మొగిలిచెర్లలోని మహాలక్ష్మి గార్డెన్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కు చెందిన ఝాన్సీ రాణి పట్టణ పరస్పర సహాయక సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.అంతకుముందు బతుకమ్మ, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు.15,16,17 మూడు డివిజన్ ల పరిధి లో స్వయం ఉపాధికి అవకాశాలు ఇవ్వాలని సంకల్పించడం సంతోషదాయకం అని అన్నారు.మహిళా సంఘాల ఏర్పాటు అనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలోనే ఏర్పడినదని, అప్పటి నుండి మహిళా సంఘాలు ఆర్థిక రంగంలోనే కాకుండా సామాజిక రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చాయి అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి దామెరలో పరకాల ఇందిరా మహిళా డైరీ నీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నారని తెలిపారు.సమాజంలో వ్యాపిస్తున్న అనేక రకాల సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.దేశ స్థితిగతులను మార్చే శక్తి మహిళా సంఘాలదేనని చెప్పడం అతిశయోక్తి కాదు అని, ప్రజా ప్రభుత్వ లక్ష్యం కోట్లాది మహిళలను ఆర్థికంగా బలపరిచి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం అన్నారు.సమాజం లో సామాజిక రుగ్మత లను రూపుమాపడానికి మహిళా సంఘాలు ఎంతగానో దోహదం చేస్తాయి అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య,టి ఎం సి రమేష్ సి ఓ రజిత,సమాఖ్య అధ్యక్షురాలు మమత,తదితరులు పాల్గొన్నారు.



# స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిలో దూసుకుపోతుంది

స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్24,మేజర్ న్యూస్(సూర్య): స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిలో దూసుకుపోతోందని కొందరు కళ్ళుండి చూడలేని వారు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి కొలిపాక సతీష్ మంగళవారం మున్సిపాలిటీ కమిషనర్ రాధాకృష్ణను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో నేషనల్ హైవేపై లైట్లు ఏర్పాటు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, అలాగే రాబోయే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ఏర్పాట్లు చేయాలని చర్చించారు. సద్దుల బతుకమ్మకు ముందు పాత చెరువు కట్ట, రిజర్వాయర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే సూచనలతో మున్సిపాలిటీ సిబ్బంది పనులు ముమ్మరంగా చేపట్టాయని, బతుకమ్మ సందర్భంగా లైటింగ్, డీజే వసతులు మహిళలకు ఇబ్బందులు లేకుండా కల్పించనున్నట్లు కమిషనర్ రాధాకృష్ణ హామీ ఇచ్చారని తెలిపారు. నేషనల్ హైవేపై లైట్లు ఏర్పాటు విషయంలో ఎల్అండ్టి అధికారులతో కూడా చర్చలు జరుగుతున్నాయన్నారు. అనంతరం కొలిపాక సతీష్ మాట్లాడుతూ రిజర్వాయర్ పనులను అవసరమైతే విమర్శకులు ప్రత్యక్షంగా వచ్చి చూడాల ని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మె ల్యే కడియం శ్రీహరి సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తున్నారని, దీనిపై సంతోషపడాల్సింది పోయి కొంత మంది నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇక నైనా చౌకబారు విమర్శలు చేయడం మానకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తిరు మలనాథ స్వామి దేవాలయం డైరెక్టర్ గట్టు ప్రశాం త్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ మామిండ్ల శ్రీనివాస్, యువజన కాంగ్రె స్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, సీనియర్ నాయకులు పొన్న మధు, ఎన్ఎస్యూ ఐ నాయకులు నీల



మహేష్, మున్సిపాలిటీ సిబ్బంది పూర్ణచందర్, నీల శ్రీనివాస్, బోసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



## మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్24,మేజర్ న్యూస్(సూర్య):మహిళలు ఆర్థికంగా ఎదగాలని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వనిత టీ స్టాల్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్థిక సావలంబన కల్పించాలనే లక్ష్యంతో అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7మండలాల మహిళా సంఘాలకు 7బస్సులు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంక్ మంజూరు అయిందని త్వరలోనే మండలానికి ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో వనిత టీ స్టాల్ ను ప్రారంభించాలని సూచించారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి, ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి,జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మండలాధ్యక్షుడు నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి,భేతి జయపాల్ రెడ్డి, డిఆర్ డిఏ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం

ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్) : ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. బుధవారం బిజెపి శ్రేణులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిని బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడుప్రభుత్వ దావఖానలో సరైన వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతుంటే వైద్యాధికారులు, ప్రభుత్వాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వివరించడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని అన్నారు. దీంతో ప్రభుత్వ దాకానుడు దుర్గంధం మీద జరుగుతుందని తద్వారా రోగులకు మరింత ఆరోగ్యం క్షీణించే అవకాశం ఉందని అన్నారు. ఆసుపత్రిలో కరెంటు కొరత ఉండడంతో కనీసం స్కానింగ్ కూడా తియ్యడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలపై సూపరడెండెకు సంప్రదిస్తే హాస్పిటల్ కు నిధులు మంజూరు కావడం లేదని అంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, రాష్ట్ర గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్,మండల అధ్యక్షులు రాయించి నాగరాజు, సీనియర్ నాయకులు ఇమ్మడి రాకేష్, యాదవ్,గాదం కుమార్, దొంతి రెడ్డి రవిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పెరబోయిన హేమాద్రి, మండల నాయకులు అగ్గిమట్ల శ్రీనివాస్, వేల్పుకొండ రఘువీర్, గుండె ప్రశాంత్, ఉప్పుల శ్రీతన్, పోరిక పూర్ణ చందర్, భూక్యా సుధీర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.






## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు ఘన స్వాగతం

రేగొండ, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరివారి ప్రీతం కు రేగొండలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ను పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రీతం, పోలీస్ స్టేషన్ సమీపంలోని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోలపాక సాంబయ్య, దబ్బేట రమేష్, ఓరం సమ్మయ్య, మడికొండ శ్రీను, ఆకుతోట కుమారస్వామి, కోయిల క్రాంతి, దాట్ల రమేష్, బొచ్చు రవి, బొల్లారపు భద్రయ్య, గడ్డం కొమురయ్య, శివ, రమేష్, బొట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుగల్ గ్రామంలో పర్యటించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు



జఫర్ గడ్, సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు ప్రజా సమస్యలు, ప్రాంత సమస్యల పరిష్కారం కొరకు మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్లు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని, అంతర్గత రోడ్ల సమస్య,అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కొరకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛభారత్ నిర్వహించిన అనంతరం,చాయ్ పే చర్చలో పాల్గొని,జిల్లా సీనియర్ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్ గారి కుమార్తె సంకీర్తన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చెప్పించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జఫర్గడ్ మండల అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్,మాజీ సర్పంచ్ గాదెపాక చిరంజీవి,శక్తి కేంద్ర ఇంచార్జి బైరి పవన్ గౌడ్, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నేరోళ్ళ రాజు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గాదెపాక శ్రీను,సీనియర్ నాయకులు సిల్వర్ రాజయ్య,పొనుగోటి గోపాల్ రావు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి గోదారి సాయిరాం, కునూరు గ్రామ బూత్ అధ్యక్షులు తీగారపు బుచయ్య,కొనైచలం బూత్ అధ్యక్షులు శ్రీనివాస్,రత్నం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం

- పేదల సంక్షేమమే...కాంగ్రెస్ ధ్యేయం
- కళ్యాణ లక్ష్మి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్





దంతాలపల్లి,సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వమని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి,సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని, గతంలో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఆర్థిక భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం,రైతు రుణమాఫీ ర,తు భరోసా,రైతు బీమా,ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీలో రు .10 లక్షల వరకు పెంపు వంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని 136 ఇండ్లకు సంబంధించిన బిల్లులు టెక్నికల్ సమస్యల వల్ల నిలిచిపోయాయని, వారందరికీ బిల్లులు వచ్చే విధంగా అధికారులతో మాట్లాడామని చెప్పారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని సంక్రాంతి వరకు చేపడతామన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని అన్నారు. గ్రామాల్లో విద్య,వైద్యం విద్యుత్ దీపాలు,త్రాగునీరు బతుకమ్మ ఘాట్ల వద్ద ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పరచాలని అధికారులకు సూచించారు. వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు వచ్చే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని,నిత్యం ప్రజల్లో ఉంటూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ,అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి నాయకుడు కార్యకర్త పాల్గొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ డంకా మోగించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాము గౌడ్, కొమ్మినేని రవీందర్, కొమ్మినేని సతీష్,నెమ్మది యాకయ్య, గురుపాల్ రెడ్డి,రామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసు, రాములు,హరికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్, మహిళా నాయకురాలు గీర్వాణి,డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఎంపిఓ అప్సర్ పాషా,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు,జిపిఓలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

దంతాలపల్లి,సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని నిదానపురం గ్రామంలో ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారం రు.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లమ్మ,డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఎంపిఓ అప్సర్ పాషా,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజు,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు భట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాము గౌడ్, కొమ్మినేని రవీందర్,కొమ్మినేని సతీష్,నెమ్మది యాకయ్య,గురుపాల్ రెడ్డి,రామ్ రెడ్డి, నవీన్ రెడ్డి, లింగారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వాసు,రాములు,హరికృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్,,దుండి వెంకటేశ్వర్లు,బుచ్చయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## దుర్గామాత పూజలో పాల్గొన్న నాయకులు

- ఏరుకొండ రవీందర్ దంపతులు
- కాడబోయిన రమేష్ దంపతులు



ఆత్మకూరు సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యం లో వెలసిన శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం 3వ రోజు అమ్మవారు చంద్రగంట అలంకార రూపములో అమ్మవారికి ఆత్మకూరు మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ దంపతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాడబోయిన రమేష్ దంపతులు దుర్గామాత పూజలో పాల్గొన్నారు . ఇందులో ఆత్మకూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాయిరాల సుగ్రీవ్, రాసమల్ల రామకృష్ణ ,ఉప్పుల సురేష్ ,ఉప్పుల దేవేందర్ ,బూర సాయి మాధవ్, పైండ్ల సంతోష్ ,వైనాల భారతమ్మ భక్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

### - అశోక్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలి -మాజీ మంత్రి ఎర్రబెల్లి





పెద్దవంగర, సెప్టెంబర్ 24, (సూర్య న్యూస్) మండలంలోని గంట్లకుంట గ్రామంలోని చింతకుంటలో అవుతాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు కమ్మగాని అశోక్ గల్లంతయి బుధవారం మరణించగా ఆయన పార్టీల దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాలవేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అశోక్ కుటుంబ సభ్యులను ప్రభుత్వమే ఆదుకోవాలని, ముమ్మాటికి ప్రభుత్వం నిర్లక్ష్యమేనని అన్నారు. ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మెరుగు అర్వపల్లి తల్లి నరసమ్మ మరణించగా ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకుడు రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సంజయ్, శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, వేముల రఘు, భాస్కర్, బిక్షపతి, అనుదీప్ తదితరులు ఉన్నారు.

# పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

## - అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపిన గ్రామస్తులు



దంతాలపల్లి,సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న ఆధ్వర్యంలో బుదవారం గ్రామస్తుల తో కలసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించి,పాలేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లో లెవెల్ బ్రిడ్జి వలన చిన్న పాటి వర్షానికి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలు బందు అవుతున్నాయని,రైతులు,గ్రామస్తులు,విద్యార్థులు మండల కేంద్రానికి వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం హయం 2023 లో పాలేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.శిలాఫలకాలకే పరిమితమైన నూతన బ్రిడ్జి విషయంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించి గ్రామ ప్రజల కష్టాలను తీర్చాలని కోరారు.కార్యక్రమంలో బహుజన సమాజ్ వాజ్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడ్ల శ్రీను,ధర్మారపు రాములు,తీగల నరసయ్య, గుడిశాల రాములు,వెంకటయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ముక్తార్ పాషా 5 వ వర్ధంతి సందర్భంగా ప్రముఖుల ఘన నివాళి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 24. బయ్యారం మండలం కొత్తపేటలో సిపిఐ (ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు,ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముఖ్తార్ పాష 5వ వర్ధంతి సభ పార్టీ జిల్లా నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ నిత్యనిర్బంధంలో సైతం విప్లవ రాజకీయాల వెలుగులో చివరి శ్వాస వరకు కామ్రేడ్ ముక్తార పాష పని చేశాడని వారు అన్నారు. రాజకీయ నిబద్ధత,ఆచరణలో పట్టుదల కలిగిన నికర్షణ విప్లవ నాయకుడని వారు అన్నారు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు వదిలి కష్టజీవుల రాజ్యం కోసం,కార్మిక,కర్షకుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం తను జీవించినంత కాలం పనిచేశాడని కొనియాడారు.క్రమశిక్షణకు మారుపేరుగా,చిత్తశుద్ధితో రాజకీయాలను ఆచరించి చూపిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని వారు కీర్తించారు.శత్రువులు దాడులను,తోటి విప్లవకారుల ఘర్షణలను గుండెనిర్భరంతో ఎదుర్కొన్నరని అని తెలిపారు.కామ్రేడ్ ముక్తార్ పాషా అమృత విప్లవ ఉద్యమానికి తీరనిలోటని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవల్సిన గురుతరమైన బాధ్యత మనందరిపై ఉందని వారు పేర్కొన్నారు.ఇదే ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు తెలిపారు.సంతాప సభలో రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు,ఊకే పద్మ,యాకన్న,పుల్లన్న,గుగులోత్ సక్రు, ఏపూరి వీరభద్రం పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ,పూనెం బిక్షం,తుడుం వీరభద్రం,తోకల వెంకన్న, రామచంద్రుల మురళి,రామగిరి బిక్షం, నేతకాని రాకేష్,బానోత్ నరసింహ, బానోత్ హెూలీ,యాకూబ్ పాష,గౌని భద్రయ్య,ఇర్రి రవి,గణేష్,వీరభద్రం, బొల్లం సోమక్క, దొడ్డి తిరుమలేష్ పాల్గొన్నారు.



## నూతన వ్యవసాయ సహకార సంఘం షాపును ప్రారంభించిన ఏవో స్వామి నాయక్



పెద్దవంగర సెప్టెంబర్ 24 (సూర్య న్యూస్) పెద్దవంగర మండల కేంద్రంలో హైదరాబాద్ వ్యవసాయ సహకార సంఘం నూతన షాపును మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ రిబ్బన్ కట్ చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో స్వామి నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సులభతరంగా విక్రయించడానికి ఈ వ్యవసాయ సహకార సంఘం షాపు ఎంతగానో దోహదపడుతుందని, అన్ని రకాల క్రిమిసంహారక మందులు, ఎరువులు దొరుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వ్యవసాయ సహకార సంఘం షాపు ప్రొప్రైటర్ సురేష్, మహేష్, నాయకులు రంగు మురళి, ముత్తినేని శ్రీనివాస్, పూర్ణచందర్, బానోతు వెంకన్న, మల్లికార్జున చారి, గోపాల్ నాయక్, వెంకన్న, బీరన్న, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టల పంపిణీ




బచ్చన్నపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామం భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 తేదీ వరకు సేవపక్షం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సేవాపక్షం లోని భాగంగా ఈరోజు బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామంలో బిజెపి పార్టీ గ్రామా శాఖ తరుపున గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు మండల నాయకులు కొక్కల కొండ వేంకటేష్, సాంబయ్య, ఎలా రాజశేఖర్, గడోజు రవీంద్ర చారి, సిద్ధులు,బాను చందర్, బాలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే మా బాధ్యత

### - ఎస్సై చెన్నకేశవులు



బచ్చన్నపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్( సూర్య) ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని బచ్చన్నపేట మండల ఇన్చార్జి ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. బుధవారం యువతకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాటు నేర్చుకోవద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా ఉండే బాధ్యత నేటి యువతకే ఉన్నదని అన్నారు. ప్రజలు ప్రమాదకరమైన విషయాలలో జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన నేరుగా పోలీస్ స్టేషన్ కానీ 100 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సిరెడ్డి. నవీన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

## - బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 24. బతుకమ్మ,దసరా పండుగకు ముందే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద కుటుంబాలు కూడా సంతోషంగా ఉండేలా జీఎస్టీ సంస్కరణలను అమలులోకి తెచ్చాడని, జీఎస్టీ సంస్కరణలు పేదలకు వరమైతే.. వ్యాపారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని బిజెపి బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతు పేద కుటుంబాలకు రోజువారి ఖర్చులు తగ్గించే విధంగా నిత్యవసర వస్తువులపై 5 శాతం నుంచి జీరో శాతం పన్నుల వరకు తగ్గించడం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు.ద్విచక్ర వాహనాలు, టీవీలు, ఏసీలు, సిమెంట్ ధరలు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ద్వారా మధ్యతరగతి ప్రజానీకానికి ఉపశమనం లభిం చింద న్నారు.వ్యవసాయ యంత్రాలు,నీటిపారుదల పరికరాలు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు.మోదీ ప్రభుత్వం ఎప్పటిలాగే రైతు స్నేహపూర్వక ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు.మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డ్రింక్స్, లగ్జరీ వస్తువులపై 40 శాతం ఉపయోగపడే శాతం పన్ను విధించారని,హెల్త్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి జీరో శాతానికి తగ్గించి పిల్లలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా మోడీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో విద్యార్థులకు వస్తువులకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చిందన్నారు.గత కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోయరని,ఇటు తెలంగాణలోనూ..ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై విపరీతంగా ట్యాక్స్ లు వేస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని శ్రీనివాస్ ఆవేదనను వ్యక్తం చేశారు.



# మానుకోట గడ్డ లంబాడీల అడ్డ

- లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను జయప్రదం చేయాలి
- రాష్ట్ర నాయకుడు కరుణావతి వెంకన్న



నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) పోరాటాల గడ్డెన మానుకోట లంబాడిలఅడ్డా అనిఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కరుణామతి వెంకన్న అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లోఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు జాటోతు వీరన్న నాయక్అధ్యక్షతన ఏర్పాటుచేసినసమావేశానికి లంబాడి హక్కుల పోరాట సమితిరాష్ట్ర నాయకులు కరుణావత్ వెంకన్న హాజరైసెప్టెంబర్ 28న జరిగేలంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభకరపత్ర ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడి కుల వ్యతిరేక శక్తులుస్వార్థ రాజకీయాల కోసంవ్యక్తిగత స్వార్థం కోసంకలిసి ఉన్న గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని,లంబాడీలపై జరుగుతున్న దుష్ప్రచారాలను ఖండిస్తూసెప్టెంబర్ 28నమానుకోటలో వివేకానంద సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీసితాసిల్దార్ కార్యాలయం సెంటర్లోఆత్మగౌరవ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.లంబాడీలు,గిరిజన తెగలుఅధిక సంఖ్యలో హాజరైలంబాడీలు గిరిజన తెగలు అంతా ఒక్కటేనని మన సంఘటిత శక్తిని చాటాలనిపిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు వీరన్న నాయక్ మాట్లాడుతూ మండలం నుండి సుమారు 5000 మంది లంబాడీలుసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్,బోడలక్ష్మణ్, రాజునాయక్, ప్రకాష్, నారాయణ, భీముడు నాయక్,హనుమంతు నాయక్,హచ్చు నాయక్,కిషన్ నాయక్,కళ్యాణ్, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రాప్ లోన్లు,కొత్త లోన్లు రెన్యువల్ చేసుకోవాలి

## - ఎస్బిఐ మేనేజర్ తోట ప్రవీణ్



నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) క్రాప్ లోన్లు కొత్త లోన్లు మొండి బకాయిలు లేకుండారెన్యువల్ చేసుకోవాలనిఆర్ బి ఓ మేనేజర్ శివ అన్నారు.బుధవారం మండలంలోని నైనాల గ్రామంలోరేణుక సురేష్ లమినీ బ్యాంకు వద్ద రైతులకుక్రాప్ లోన్లపైఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ డిస్క్ మేనేజర్ శివ హాజరైఎస్బిఐ మేనేజర్ తోట ప్రవీణ్ తో కలిసి మాట్లాడుతూబ్యాంకులలో బకాయిలు తీసుకున్న వారందరూరెన్యువల్ చేసుకోవాలని, రెన్యువల్ చేసుకోవడంవల్లభవిష్యత్తు వ్యాపారాలకు కొత్త లోన్లు సులభతరం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ సుజన్,స్టాప్ డప్పు కంటి మధు,సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఎన్ఆర్కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు



బచ్చన్నపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్( సూర్య ) బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ లో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులు గంధ మల్ల కిష్టయ్య సుజాతల కుమార్తె ఆకాంక్ష వివాహానికి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాటికొండ మధు, జిల్లా నాయకులు ఎద్దు నాగయ్య, కుక్కుడాల పుల్లయ్య, కర్రె రవికుమార్, ఎద్దు వెంకటేష్, జిల్లా నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఎరువుల బస్తాలు ఇవ్వడంలో విఫలమైన ప్రభుత్వం

- రైతుల పాలిట శాపంగా మారిన రేవంత్ సర్కార్
- రోడ్డు వేయించలేని దుస్థితిలో ఎమ్మెల్యే పాలన



పెద్దవంగర సెప్టెంబర్ 24 (సూర్య న్యూస్) : రైతుల పంటలకు ఎరువులను సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతుబంధు రైతులకు ఇవ్వడంలో విఫలం, ఎరువులు అందించడంలో విఫలమై రైతుల పాలిట శాపంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారిందని అన్నారు. ఎన్నికలు జరుగుతే ఓడిపోతామనే భయంతో దాదాపు రెండు సంవత్సరాల కాలం గడుపుతూ, గ్రామాలలో అభివృద్ధి శూన్యమని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఎమ్మెల్యే పనితీరు ఉందని అన్నారు. పెద్దవంగర నుండి గంట్లకుంట్ల గ్రామానికి కంకర పరిచి నెలలు గడుస్తున్న తారు వేయించకపోవడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనమని వ్యంగ్యస్త్రాలు సంధించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు బిఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతారని, సర్వేలన్ని బిఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తారని తేల్చాయని, కాంగ్రెస్ పై వ్యతిరేకత వల్ల గ్రామాలలో ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, వేముల రఘు, వెంకట్ రెడ్డి, అనుదీప్, బిక్షపతి, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

- కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ఈసం నారాయణ
- రక్తదానం చేసిన ఎస్ఐ రమేష్ బాబు



నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్.ఈసం నారాయణ అన్నారు. బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 5వ రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ,స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ ఎ. శ్రీనివాసరెడ్డి లు హాజరై మాట్లాడుతూ రక్తదానం అనేది కేవలం సేవ కాదు, సమాజానికి ఇచ్చే గొప్ప కానుకని, ఆసుపత్రుల్లో ప్రమాదాలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు వంటి సందర్భాల్లో రక్తం అత్యవసరం అవుతుందని, ఒక్క బాటిల్ రక్తం ద్వారా మూడు ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని, రక్తదానం ద్వారా ఇతరుల ప్రాణాలను రక్షించగలరన్న ఆత్మసంతృప్తి ప్రతి రక్తదాతకు లభిస్తుందని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సేవా భావాన్ని ఆచరణలో చూపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సురక్షితంగా రక్తదానం చేయవచ్చని అన్నారు. సమాజంలో రక్తదానం గురించి ఉన్న అపోహలు తొలగించడం అత్యవసరం అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా జరగాలని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజానికి అవసరమైన సేవలలో ముందుండి పనిచేయడం అభినందనీయమని, యువత రక్తదానం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం వల్ల సమాజంలో మానవత్వం పెరుగుతుందని అన్నారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు రక్తదానం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, సుమారు 40 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ బ్యాంకు కు అందించారు. రక్తదాన శిబిరం విజయవంతం కావడం పట్ల గ్రామ ప్రముఖులు కాసం లక్ష్మా రెడ్డి, ఆకుతోట సతీష్, రావుల సతీష్, బాబు రావు లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ను,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు.ఎస్సై రమేష్ బాబు, ఆకుతోట సతీష్, రావుల సతీష్, బాబురావు, బండి శ్రీను, భరత్, కిషోర్, నవీన్, యుగేందర్, మధు, యాకయ్య, రాము, దిలీప్, సురేష్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కాసం లక్ష్మారెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేవేందర్, గుంశావళి, కల్పన, శ్రావణి, అక్షిత, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.



## ముక్తార్ పాషన్న ఆశయం కై ఉద్యమిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి సూర్యం



కొత్తగూడ, సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ (సూర్య) సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషా ఐదవ వర్ధంతి సభ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ కార్యదర్శి బుర్క బుచ్చి రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి సూర్యం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ముక్తార్ పాషన్న కృషి ఎంతో ఉందని అన్నారు. కార్మికుల హక్కుల కోసంతో పాటుగా ప్రజా సమస్యల పరిస్కారం కోసం విప్లవ రాజకీయాలతో పోరాటం చేయాలని పిలుపునిచ్చేవాడని అన్నారు. పోడు భూములను అటవీశాఖ అధికారులు ట్రెంచ్ లు కొడుతుంటే ఏజెన్సీ ప్రజల తరుపున కొట్లాటలు చేసిన నాయకుడు ముక్తార్ పాషాన్న అని అన్నారు. చివరి వరకు చంద్ర పుల్లారెడ్డి విప్లవ సిద్ధాంతం ను ఆచరించాడని తెలిపారు. పాషాన్న ఆశయం కోసం ప్రజాపోరాటల్లో ముందు వరసలో ఉండాలని పులుపునిచ్చారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గజ్జి సోమన్న,గట్టి సురేందర్, రాయుడు, పూర్ణ, మెహన్, దేవేందర్, వెంకన్న, రాజేందర్, జామ్లా, నగేష్, బాబీ,వెంకటేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవిగా ఎల్లమ్మ తల్లి దర్శనం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్):- దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం నాలుగవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి సందర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు నవరాత్రి సందర్భంగా అమ్మవారిని ఆలయాల్లో రోజుకో రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలు ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్ గారు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు లగిశెట్టి పద్మావతి, దూడల శోభారాణి, మాదారపు కల్పన, మోటె రేణుక, ఆలేటి పద్మ, సంబోజు జ్యోతి, బండోజు సరళ, ఎనగందుల రేణుక పాల్గొన్నారు.

# విజయవంతమైన విప్లవ సంస్థల విలీన సభ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య సెప్టెంబర్ 24. సిపిఐ( ఎంఎల్ )న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూషనరి (ఎన్డిఆర్) రెండు విప్లవ సంస్థల విలీన సభ బుధవారం అమరుడు కామ్రేడ్ ముక్తార్ పాషా ప్రాంగణంలో గాంధీ సెంటర్ క్రీడా మైదానంలో నిర్వహించారు. సభకు ముందు బయ్యారం సంత రోడ్ నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా ఎస్బిఐ బ్యాంకు నుండి గాంధీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత కామ్రేడ్ మేక రామ్ రెడ్డి, కామ్రేడ్ సనప పొమ్మయ్యలు వహించారు. సభ ప్రారంభంలో గోదావరి లోయ విప్లవోద్యమంలో అమరులైన వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ విప్లవ పాటలతో సభ ప్రారంభమైంది. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూషనరి (ఎన్డిఆర్) రాష్ట్ర సెంటర్ నాయకులు కామ్రేడ్ కే అనంతరెడ్డి లు ప్రసంగిస్తూ.. విప్లవోద్యమంలో మితా వాదం, అతివాదం తీవ్ర నష్టాలు కలిగించిందని, మిత వాదం, ఈనాడు విప్లవోద్యమానికి తీవ్ర ప్రమాదకరంగా మారిందన్నారు. దేశంలో పాలకవర్గాలు స్వదేశీ , విదేశీ సంపన్న వర్గాలకు సేవ చేస్తున్నాయని, దేశ సంపదను దోచిపెట్టడంలో మునిగాయని అన్నారు. ఈ అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థను కూలదోయడానికి రూపొందించుకున్న విప్లవ కార్యక్రమాన్ని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాటల వెలుగులో పనిచేయడానికి రెండు విలువ సంస్థలు సుదీర్ఘంగా చర్చించుకుని విలీనమయ్యాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజాన్ని ప్రయోగిస్తూ లౌకికవాద శక్తులను, విప్లవశక్తులను, ప్రశ్నించే గొంతులను, హత్య చేయడం, నల్ల చట్టాలను ప్రయోగించి జైళ్ళలో పెట్టడం, మామూలు అయిందని అన్నారు. మధ్యభారతంలో అడవుల్లో ఉన్న కనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్



శక్తులకు దారదత్వం చేయడాన్ని, ఆదివాసి ప్రజలపై దారున హింసకాండను ప్రయోగిస్తుంది. నేడు ఆపరేషన్ కగారు పేరుతో అంతిమ యుద్ధం చేస్తూ వందల మందిని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యాకాండను జరుపుతుందని అన్నారు. దేశంలో పౌర సమాజం, మేధావులు, మావోయిస్టులు కోరిన విధంగా శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజవాదం అండతో ఇజ్రాయిల్ గాజాపై జరుపుతున్న హింసకాండ ఆపాలని, ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపి శాంతి నెలకొల్ప డానికి అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి, ప్రపంచ మానవ హక్కుల సంఘాలు తోడ్పడాలని కోరారు. భారతదేశంలో ఆకలి, దారిద్రం. నిరుద్యోగం, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, రైతాంగ, భూమి సమస్య ఇతరతర పరిష్కారానికి ప్రతిఘటన పోరాటాలే మార్గమని, వ్యవసాయక విప్లవం, ఇరుసుగా గల నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష సాధన కోసం అమరుల త్యాగాలు వారు కన్న కలలను నిజం చేయడానికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీగా వర్గ పోరాటాలు నిర్వహిస్తామని ప్రతిన పూనారు. ఈ సభలో కామ్రేడ్ బానోత్ ఊక్లా, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కామ్రేడ్ మల్లేష్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ ఎస్.కె మదార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఐ (ఎంఎల్) రామకోటి ఐకమ్స రాష్ట్ర నాయకులు, న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోలూరి శ్రీనివాస్, కామ్రేడ్ బానోత్ రామ్ సింగ్ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ , ప్రజాసంఘాల, జిల్లా, రాష్ట్ర నాయకులు గొగ్గల పాపారావు, రామచంద్రు, కే భాస్కర్ రెడ్డి, బండపల్లి వెంకటేశ్వర్లు, కవిత, హెచ్ యాకయ్య, అరుణోదయ నాయకులు దంతాల నారాయణ, బుజ్జయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, పి వై ఎల్ నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు




కేసముద్రం,సెప్టెంబర్ 24: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17వ, తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ మాసంలో భాగంగా బుధవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్లు,ఆయాలు తంగేడు, గునుగు, చేమంతి తో పాటు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి అంగన్ వాడీ కేంద్రం ఆవరణలో పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ పాటలు పాడి కోలాటం వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్ వాడీ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు.పోషన్ మాసం సందర్భంగా అంగన్ వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా బుధవారం కేసముద్రం స్టేషన్ అంగన్ వాడీ కేంద్రంలో బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించినట్లు సూపర్ వైజర్ ఆర్.విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు రాజమణి, లలిత, పుష్పలీల,జ్యోతి, స్వర్ణలత,లలిత తో పాటు సీఏ దొడ్డ అనసూర్య, ఆయాలు అరుణ,రేణుఖ తో పాటు పలువురు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 24. మహబూబాబాద్ ఎస్పి ఆదేశానుసరం బయ్యారం మండలంలో పోలీసులు నిఘా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు.అధునాతన టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలను అమర్చే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇల్లందు మహ బూబాబాద్ హైవే పై రామా లయం నుంచి రామచంద్ర పురం వెళ్లే మార్గంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.మండలంలో అసాంఘిక చర్యలు జరుగకుండా కెమెరాల సహాయంతో పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని స్థానిక ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాజావుద్దీన్, పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవిగా అమ్మవారి దర్శనం



దేవరుప్పుల సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ప్రాణికోటికి జీవనాధారం అన్నం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. సాక్షాత్తు పరమేశ్వరుడికే బిక్ష పెట్టిన దేవత అన్నపూర్ణ దేవిగా ఆమెను భక్తులు కొనియాడారు. దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామ బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి మండపంలో దసరా మహెూత్సవాలు మూడో రోజుకి చేరుకున్నాయి. బుధవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భాస్కర్ వర్జుల కన్నయ్య అమ్మవారికి అభిషేకం అర్చన చండీ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల ముత్తయ్య గౌడ్ పద్మ లు కుటుంబ సమేతంగా ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాటు ప్రారంభం





గార్ల సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ ( సూర్య ) మండల పరిధి లోని సీతంపేట గ్రామ నివాసి ఊరుకొండ శ్రీనివాస్ విజయశ్రీ దంపతులు వారి స్వంత ఖర్చులతో తెలంగాణ ఆడపడుచులు అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ వేడుకలు జరుపుకోవడాని గార్ల పెద్ద చెరువు సమీపంలో బతుకమ్మ ఘాట్ ను నిర్మించి గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు.గ్రామంలోని రామాలయం అభివృద్ధి తో పాటు ఆలయ పూజారికి గృహ నిర్మాణం చేశారు.పుట్టిన ఊరి అభివృద్ధి కొరకు పాటు పడుతున్న శ్రీనివాస్ దంపతులను గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## మహిళలకు ఒక మంచి సదవకాశం

### - ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన స్రవంతి నాయక్



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): శ్రీకల్ప సోషల్ సర్వీసెస్ జనగాం వారి ఆధ్వర్యంలో మహిళ లకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్లు కోర్స్, హెూమ్ నీడ్ ప్రోడక్ట్ షాంపూ, ఫినయిల్, సర్ఫ్ కోర్స్ లలో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కల్పలత, స్రవంతి నాయక్ మాట్లాడుతూ.. పరిసర గ్రామాల్లో ఉండే ఎందరో మహిళలు, యువతలు వాళ్ళ సొంత కాళ్లపై నిలబడాలి అనుకునే వాళ్ళకి మంచి అవకాశమని, ఇంట్లో వాళ్లకి చేదోడు వాదోడు గా ఉండాలనే మహిళల సంకల్పానికి మేము తోడుగా ఉంటాం అని చైర్మన్ కల్పలత, స్రవంతి నాయక్ తెలిపారు. అందులో భాగంగా మహబూబాబాద్ వాస్తవ్యులు స్రవంతి మోహన్ నాయక్ దంపతుల కుమారుడు యాషిత్ శ్రీరామ్ నాయక్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమంన్ని ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని శ్రీకల్ప సోషల్ సర్వీస్ చైర్మన్ కల్పలత అన్నారు. ఆసక్తి గల మహిళలు నెహ్రు సెంటర్ దగ్గర కామాక్షి లేడీస్ టైలర్స్ దగ్గరికి వెళ్ళి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. వివరాలకు స్రవంతి నాయక్ 90634 84855 నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు కనుక్కోగలరని అన్నారు.

## గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### - బుర్ర సుధాకర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు





హసన్పర్తి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండలం మడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం జరుపుకుంటున్న నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భవన నిర్మాణ నాణ్యతను సమగ్రంగా తనిఖీ చేసి, పనులు గరిష్ట నాణ్యతతో పూర్తి చేయడం కోసం పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.అనంతరం అదే గ్రామానికి పంట పొలాల కోసం బావి తవ్విస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి గాయపడిన బుర్ర సుధాకర్ ను బుధవారం వారి నివాసంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రమర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, సుధాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల నాయకులు మాట్లా విష్ణు, రామంచ ఐలయ్య, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లెటర్ ప్యాడ్ ని ఆవిష్కరించిన ఎంపీ



నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఎంపీ బలరాం నాయక్ చేతుల మీదుగా ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆంగోతు లక్ పతి ఆధ్వర్యంలో లెటర్ ప్యాడ్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

## దేవీ ఉత్సవ కమిటీ కి విరాళం అందజేత



లింగాలఘనపురం సెప్టెంబర్ 24 ( మేజర్ న్యూస్ సూర్య ) : లింగాలఘనపురం మండల కేంద్రంలోనీ దుర్గ మాత ఉత్సవ కమిటీ కి దేవి శరన్నవరాత్రుల సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు పది వేల రూపాయలు విరాళం అందించారు వారితో కమిటీ సభ్యులు, నీలం మోహన్, ఎడ్ల రాజు, కేలపు లక్ష్మినారాయణ, బోయిని జంపన్న, బోయిని శివకృష్ణ,జుట్టు యాకేష్, ప్రశాంత్,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి అండగా నాగపురి కిరణ్



జనగామ టౌన్ సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య జనగామ నియోజకవర్గం పేదల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ జనగామ మండల గ్రామాలకు చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు 3,50,000 రూపాలు అందజేత జనగామ మండల గ్రామాల నిరుపేదలు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతుండగా, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మూడు లక్షల యాభై వేల రూపాయలఎల్ ఓ సి (3,50,000) ఎల్ ఓ సి మంజూరు చేయించారు. జనగామ మండలం పెంబర్తి గ్రామ యాదవ సామాజిక వర్గ గోదల స్వాతికి 2,50,000 రూమరిగడి గ్రామ కుర్మ సామాజిక వర్గ లిబొల్లి ఎల్లయ్యకు 1,00000 రూపాయల ఎల్ వో సి లను మంజూరు చేయించారు.అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాలను వారికుటుంబసభ్యులకు గ్రామాలలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ ఓ సి ని మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ గారికి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో పెంబర్తి గ్రామ శాఖ అధ్యక్షులు బండ్రు సిద్ధులు,మరిగడి గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే పరుశురాములు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్ధయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి, పెంబర్తి మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, వంశీధర్ రెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, జిల్లా మాజీ వైస్ ప్రెసిడెంట్ మధు,గొలుసుల దుర్గేష్, మాజీ వార్డ్ సభ్యులు ఇబ్రహీం, కోటేశ్వరరావు, గ్రామ యూత్ అధ్యక్షులు భాను, అంబాల పాండు, అంబాల లోకేష్, అంబాల రఘునాథ్, బసవరాజ్ మల్లేష్, మరిగడి చిరంజీవులు, పరశురాములు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశుని పాలకవర్గ ప్రమాణ స్వీకారం

## - డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్



నర్సింహులపేట సెప్టెంబర్ 24 సూర్యా మేజర్ న్యూస్. శ్రీ వెంకటేశుని పాలకవర్గ ప్రమాణ స్వీకారం. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా, భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోగా, మంగళవాయిద్యాలు మరియు హారతుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరై, నూతన పాలకమండలి చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులు రోడ్లు, నీటి సదుపాయం, పార్కింగ్ స్థలాలు, వసతి గృహాల నిర్మాణం వంటి పనులకు ప్రభుత్వం సహకరిస్తుంది. ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల సమీకరణ, విరాళాల సేకరణ వంటి కార్యక్రమాలకు కూడా మేము తోడ్పడతాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, మండల అధ్యక్షుడు జినకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసోజ్ రాజశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, యువనేత ఓరుగంటి శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు స్థానిక నాయకులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కొత్త చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. వేదికపై ఆలయ అర్చకులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాలు వాయించగా, రంగురంగుల పూలతో అలంకరించిన దేవాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.కార్యక్రమం భక్తులకు ప్రసాద వితరణతో ముగిసింది. అనంతరం వివిధ గ్రామాల లబ్ధిదారులకు 45 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ బాబు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

## - ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



నల్లబెల్లి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య, దుగ్గొండి మండలంలోని మర్రి పల్లె గ్రామంలో 10 రోజుల క్రితం కసి ఓజల బ్రహ్మం పేదరికంతో ఇబ్బందులు పడుతూ కుటుంబాన్ని పోషిస్తూ ఆర్థిక ఇబ్బందులతో జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు చిన్నతనం నుండి బ్రహ్మంతో కలిసి ఉన్న స్నేహితులు అందరూ కలిసి బుధవారం దశదినకర్మలో పాల్గొని మృతుని కుటుంబాన్ని ఓదార్చి 30 వేల రూపాయల నగదు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు బ్రహ్మం కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



కేసముద్రం,సెప్టెంబర్ 24: కేసముద్రం పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి సంప్రదాయ పాటలు పాడుతూ కళాశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. తెలంగాణ ఆడబిడ్డల ఆరాధ్యదేవతగా భావించే బతుకమ్మ చుట్టూ విద్యార్థులు ఉత్సాహంగా ఆడిపాడారు.ఎస్బీటెట్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహించా రు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. నర్సయ్య, కళాశాల లెక్చరర్లు పాల్గొని విద్యార్థులను అభినందించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఐక్యత, స్నేహభావం, సంతోషానికి ప్రతిరూపమని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. నర్సయ్య పేర్కొన్నారు.అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అంతా కలిసి బతుకమ్మ ఆడి కళాశాల వాతావరణాన్ని ఉత్సవమయంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులకు హిమోగ్లోబిన్ పరీక్షలు



కేసముద్రం,సెప్టెంబర్ 24: ఆర్ బి ఎస్ కె మహబూబాబాద్ టీం బి ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడీ చిన్నారుల కు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. శివరాం మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ,తేదీ వరకు స్వస్త్ నారీ స శక్త్ పరివార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలోని విద్యార్థులకు,అంగన్ వాడీ కేంద్రాలలోని చిన్నారులకు హిమోగ్లోబిన్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించా మని, చికిత్స నిమిత్తం కొంతమందిని కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించినట్లు డాక్టర్ కె.శివరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.సుభాషిణి, ఫార్మసిస్ట్ ఎం. సునీల్, ఏఎన్ఎం కె. సుమలత, అంగన్ వాడీ టీచర్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**- బాధిత కుటుంబానికి రూ.2.5 లక్షల ఎల్ఓసి కాపీనీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు**





హసన్పర్తి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య). హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బుధవారం హసన్పర్తి మండలం పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన జక్కుల సదానందంకు లివర్ సమస్య తో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2.5లక్షల ఎల్ఓసి కాపీ నీ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ప్రత్యేక చొరవతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సికాపీనీ అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ, సహకారం అందించే విధంగా కృషిచేస్తానన్నారు. నా నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రుల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దనీ విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్ఓసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు జక్కుల సదానందం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడోత్సవాలు

**- రాష్ట్రస్థాయి క్రీడలు నెల్లికుదురు పట్టణానికి ఎంతో వన్నె తెచ్చాయి**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య**




నెల్లికుదురు సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోగత మూడు రోజులుగా ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 44వ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు ముగిసినట్లుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్యతెలిపారు. బుధవారంముగిసిన రాష్ట్రస్థాయి క్రీడలను ఉద్దేశించి ఐలయ్య మాట్లాడుతూ షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ జనరల్ జిత్ తోమర్ రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలం రజిత 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుమారు 60 మంది టెక్నికల్ అఫీషియల్సు 800 మంది క్రీడాకారులు ఈ యొక్క పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో క్రీడాకారులు తమ అత్యుత్తమప్రతిభనుకనబరిచారని సెక్రెటరీ జనరల్ మాట్లాడుతూ షూటింగ్ బాల్ అనే క్రీడకు భారతదేశంలో అన్ని సెంట్రల్ ఉన్నటువంటి డిపార్టుమెంటులో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యొక్క క్రీడను తెలంగాణ రాష్ట్రంలో ఇంప్రూవ్మెంట్ చేసినట్లయితే తెలంగాణ క్రీడాకారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మంగళపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారుడు ప్రతిభ ఆధారంగా చేసుకొని గెలుపు ఓటములను సమానస్ఫూర్తితో తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ పోటీలలో సుమారు 24 మంది క్రీడాకారులకు షీల్డ్ లతో పాటుగాగెలిచిన టీములకు ట్రోఫీలు బహుకరించినట్లు తెలిపారు. గెలిచిన క్రీడాకారులలోబాలురు సంగారెడ్డి,యాదాద్రి భువనగిరి,జోగులాంబ గద్వాల్,బాలికలు జోగులాంబ గద్వాల్,యాదాద్రి భువనగిరి,సిద్దిపేట్ జిల్లాల వారినిఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ లో నవంబర్లో జరుగు క్రీడలకు పంపుతారని తెలిపారు. వీరికి శిక్షణ మరియు నైపుణ్యాల తెరపిధిని ఇచ్చి సుమారు పది రోజులు కోచింగ్ క్యాంపు నిర్వహించి వీరికి శిక్షణ ఇస్తారని,అత్యంత వైభవపేతంగా జరిగినటువంటి ఈ క్రీడలు నెల్లికుదురు పట్టణానికి వన్నెతెచ్చాయనీ తెలిపారు. ఇంత మారుమూల గ్రామమైనప్పటికీ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజనానికి వసతులు రాష్ట్ర షూటింగ్ తరఫున చేయడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క క్రీడలలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు ఇమామ్ ప్రవీణ్ ప్రభాకర్ ప్రణయ్,శంకర్ నాయక్,వెంకటేశ్వర్లు, పిడి మల్లయ్యలు,కొప్పుల శంకర్ యొక్క క్రీడల పరిశీలకులు డివైస్ ఓ జ్యోతి పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు తెగిన రోడ్డు



గంగారం సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ (సూర్య) గంగారం మండలం నుండి కోమట్లగూడెం,నర్సిగూడెం, చింతగూడెం, జంగాలపల్లి, తాళ్ల గుంపు గ్రామాలకు వెళ్లాల్సిన ప్రధాన రహదారికి కాటినగరం-కోమట్లగూడెం గ్రామాల మధ్య నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనుల సందర్భంగా తాత్కాలికంగా పోసిన సైడ్ రోడ్డు రాత్రి కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు జెసిబితో మొరం,కంకర ను పోసి ఆ గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, వార్త రిపోర్టర్ కునూరు అశోక్, సైప రామచందర్ పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అలంకరణలో వాసవి మాత

**-365 రకాల ప్రసాదాలతో అమ్మవారికి నివేదన**



మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య): మానుకోట జిల్లా కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నడుస్తున్నాయి ఈ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు అభయమిచ్చారు ఉదయం వేకువ జామునే అర్చకులు తాటిపాముల నరసింహామూర్తి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో విశిష్ట పూజా కార్యక్రమాలు అనంతరం సాయంత్రం వేళలో అమ్మవారికి మహిళా భక్తులచే 365 రకాల ప్రసాదాలను అమ్మవారికి నివేదన చేశారు కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ముఖ్య సలహాదారులు చౌడవరపు మోహన్ రావు మాట్లాడుతూ దేవాలయంలో రెండవసారి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు అన్నారు కార్యక్రమంలో వాసవి దేవాలయ కమిటీ మరియు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు శ్రీరంగం కిషోర్, ఇమ్మడి రవికుమార్ సభ్యులు వేమిశెట్టి మధుసూదన్, కనుమర్లపూడి వెంకటేశ్వర్లు, ప్రతాపని నాగరాజు మరియు భక్తులు పాల్గొన్నారు.

# పరశురామ్ కుటుంబానికి ఆర్థిక సహాయం




కొత్తగూడ సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామానికి చెందిన శెట్టి మౌనిక (పల్లవి) ఎంగిలి బతుకమ్మ పండగ రోజున గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సహాయోగ ఫౌండేషన్ అధ్యక్షులు భూషబోయిన సంతోష్ ఆధ్వర్యంలో బండి రంజిత్ బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్, ఓంప్రకాష్,రాకేష్ లు ఉన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు నాలుగు లక్ష వరకు సహాయం చేయడం జరిగిందని బండి రంజిత్ తెలియజేశారు.

# పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి



## – సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పండుగ నేపథ్యంలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ నేడు 22వ వార్డులో మున్సిపల్ అధికారులకు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గారికి సమస్యను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి స్వయంగా చూపించి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు ముఖ్యంగా వార్డుల్లో వివిధ ప్రాంతాల్లో శివారు కాలనీలో వీధుల్లో ఈ సమస్యను పరిష్కరించడానికి మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు ప్రత్యేక చొరవ చూపి వెంటనే శుభ్రం చేసే విధంగా గ్యాంగ్ వర్క్ లు నిర్వహించి పారిశుధ్య సమస్య లేకుండా చేయాలని కోరారు ఈ సందర్భంగా 22వ వార్డులో బి అజయ్ సారధి రెడ్డి కూరగానే వెంటనే కంకర బోర్డ్ లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ వీరవెల్లి రవి డి రమేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు





# ఆదివాసీల అభివృద్ధికి ప్రణాళికలు చేయండి

## – గిరిజన మంత్రిత్వ శాఖ జోనల్ మేనేజర్ ఆదికర్మ యోగి ప్రభారి ప్రదీప్ కుమార్ సింగ్



కొత్తగూడ సెప్టెంబర్ 24 (మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ లో భాగంగా ఏర్పాటు చేసిన ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు ఆదివాసీ గ్రామాలలో అభివృద్ధికి ప్రణాళికలు చేయాలని గిరిజన మంత్రిత్వ శాఖ జోనల్ మేనేజర్ ఆదికర్మ యోగి ప్రభారి ప్రదీప్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం రోజున కొత్తగూడ లోని ఆది కర్మయోగి శిక్షణా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ పథకంలో భాగంగా 2030 వరకు గిరిజనుల సంపూర్ణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రెండవ రోజు గిరిజన క్రీడా పాఠశాలలో జరుగుతున్న శిక్షణ ముగింపు సందర్భంగా పాల్గొన్న సహాయ గిరిజన శాఖాధికారి భాస్కర్ మాట్లాడుతూ.. అక్టోబర్ 2 న ప్రధానమంత్రి ప్రారంభించబోయే కార్యక్రమానికి గ్రామ సభలు నిర్వహించి గ్రామ కమిటీలు, ఆదికర్మ సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మండలంలో ఎంపిక చేసిన 11 గ్రామాల్లో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. గ్రామాలలో గ్రామ నడక నిర్వహించి సమగ్ర అభివృద్ధి కొరకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి జిల్లా అధికారులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ గుమ్మడి లక్ష్మి నారాయణ, వైద్యాధికారి డాక్టర్ మురళి,ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, డిప్యూటీ అటవీ శాఖ అధికారి చైతన్య, ఏపీఎం రవీందర్, మిషన్ భగీరథ ఏ ఈ నరేష్, హెచ్ డబ్ల్యూ వో అనూష పాల్గొన్నారు.

# నేటి నుండి సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన



పాలకుర్తి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) సాదా బైనామాల ద్వారా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాన్ని సద్వినియోగం చేసేందుకు నేటి నుండి 25.09.2025 నుండి ధరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని పాలకుర్తి తహసీల్దార్ మోర నాగేశ్వర చారి తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి తహసీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలో 4678 ధరఖాస్తులు రైతుల నుండి అందినట్లు తెలిపారు. ఈ ధరఖాస్తులను నేటి నుండి గ్రామాల వారిగా 25.09.2025 తేదీన చెన్నూరు, అయ్యంగారిపల్లె, బమ్మెర, 26.09.2025, వావిలాల,ఈరవెన్ను, తిర్మలగిరి, 27.09.2025, మంచుప్పుల కోతులాబాద్ మల్లంపల్లి,29.09.202 గూడూరు, లక్ష్మి నారాయణపురం విస్నూర్,30.09.2025 దర్దపల్లి, మైలారం, శాతపురం, 04.10.2025ముత్తారం ,తీగారం,తొర్రూర్ 06.10.2025 పాలకుర్తి, కొండాపురం, వల్మిడి పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు.ధరఖాస్తు చేసుకున్న రైతులకు చెందిన భూమి వివరాలను పరిశీలించి అమ్మిన వ్యక్తులతో పాటు కొన్న వ్యక్తులకు నోటీసులను అందించడం జరుగుతుందన్నారు. సాదా బైనామా విధానం కేవలం పట్టాభూములకు మాత్రమే వర్తిస్తుందని, కోర్డుల పరిధిలో ఉన్న భూముల పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేమన్నారు. ప్రభుత్వ భూములు సాదా బైనామా క్రింద రావని అందుకు ప్రత్యేక చట్టం ఉన్నట్లు తెలిపారు. అమ్మిన వ్యక్తికి తెలియకుండా రికార్డులను మార్చే అవకాశం ఎట్టిపరిస్థితుల్లో లేవని ఆయన తెలియజేశారు.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



పాలకుర్తి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 3వ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, దేవగిరి శ్యాం కుమార్, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



జనగామ జిల్లా. ప్రతినిధి సూర్య సెప్టెంబర్ 24):- జనగామ పట్టణానికి చెందిన నాగంపల్లి లిఖిత జయంతి సందర్భంగా వారి తల్లితండ్రులు నాగంపల్లి మహేందర్ సరిత మరియు అన్న,అక్కలు, గణేష్అర్జున్,అఖిల జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్యలో కేక్ కటింగ్ చేసి మహా అన్నదాన కార్యక్రమం మరియు అరటిపండ్లు బిస్కెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించి తన కూతురిని స్మరించుకోవడం జరిగింది. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మరియు ముఖ్య సలహా దారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ లిఖిత జయంతి సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి తల్లితండ్రులకు మరియు అన్న,అక్కలకు,అమ్మ ఫౌండేషన్ టీమ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సందర్భం ఏదైనా పది మంది పేదవారి ఆకలి తీర్చి వేడుకలు జరుపుకోవాలి. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్,మోక్షజ్ఞ, మహమ్మద్ యాకూబ్,రాకేష్,మరియు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



శాయంపేట, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా లోని భీమ దేవరపల్లి మం డలం గాంధీనగర్ ( మాణిక్యపూర్ ) గ్రామంలో జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ ఆదివారం జరిగిన పోటీలను మండల కేంద్రంలోని ఎం జె పి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ప్రిన్సిపల్ టి రేవతి చేశారు. ఎంపికైన ముగ్గురు విద్యార్థులు సెప్టెంబర్ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, పీఈటిసంతోష్, దంపాళ్లకు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి లో చెన్నూర్ విద్యార్థినుల దూకుడు

## -కబడ్డీలో ప్రతిభ చాటిన రేవతి, అంజలి
## - జనగామ జిల్లా స్థాయి పోటీల్లో మెరిసిన చెన్నూర్ విద్యార్థులు
## - నిజామాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్న చెన్నూర్ విద్యార్థులు





పాలకుర్తి సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా స్థాయి సబ్-జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరచిన చెన్నూర్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 25, 26, 27 తేదీలలో నిజామాబాద్ జిల్లా ముక్తల్ మండలంలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడా పోటీలలో చెన్నూర్ నుండి 9వ తరగతి విద్యార్థినులు చిలువేరు రేవతి,మంచాల అంజలి పాల్గొననున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్కూరి రమేష్ ప్రకటించారు. విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి అర్హత సాధించడంపై పాఠశాల పీడీ అశోక్ హర్షం వ్యక్తం చేశారు. ఖేలో ఇండియా కబడ్డీ కోచ్ ఓరిగంటి సురేష్, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యాయులు శోభ, శ్రీహరి, శ్రీష్మ, ఫాతిమా మేరీ, రాణి, వకుళ, ఉమారాణి, వెంకటేష్, చైతన్య, వరలక్ష్మి, క్రాంతికుమార్, ధనలక్ష్మి తదితరులు హాజరై విద్యార్థినులను అభినందించారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు, ఎస్ఎమ్సీ కమిటీ సభ్యులు కూడా పాల్గొని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ శాసనసభ్యుడు



చెన్నారావుపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య.. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రం లో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయయాన్ని మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారం బించారు..అనంతరం మాట్లాడుతు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు.మార్పులో భాగంగా నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా దొంతి మాధవ రెడ్డి ని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి అదో గతిపాలైందని బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నప్పుడు శాసనసభ్యునిగా నేను స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీలు, సర్పంచులు మరియు జెడ్పిటిసిలు గెలిపించుకోవడంతో పాటు మండల సమగ్ర అభివృద్ధికి ఒక విజన్ తో ప్రణాళిక బద్ధంగా పనిచేసా మన్నారు.మండలంలోని అనేక గిరిజన తండాలకు గ్రామాలకు బీటి రోడ్లు,సీసీ రోడ్డు,రైతువేదికలు, హెల్త్ సబ్ సెంటర్స్ లాంటి సౌకర్యలు కల్పించడంతో పాటు గ్రామాల మౌలిక వసతులను అభివృద్ధి చేశామని ప్రత్యేక నిధులతో చేన్నా రావుపేట మండలంలో బ్రిడ్జిలను చెక్ డ్యాములను డబుల్ రోడ్లను,సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసిన ఘనత మాదే అన్నారు. .రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి చేన్నారావుపేట మండల పై గులాబీ జెండా ఎగరవేయాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో: ఆర్ఎస్ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు.మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి పిఎసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు,ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శిలు, మండల.ఉపాధ్యక్షులు,యూత్ నాయకులు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు.గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు





## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య): పేద,మధ్య తరగతి కుటుంబాల సంక్షేమమే ద్యేయంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ సారధ్యంలో, జీఎస్టీలో సమూల మార్పులు తీసుకొచ్చినందుకు గాను స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 22వ తేదీ నుంచి తగ్గించిన కొత్త జీఎస్టీ రేట్లు అధికారికంగా అమలులోకి వచ్చాయనితెలిపారు. దీని ద్వారా సాధారణ ప్రజలకు,మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన ప్రయోజనాలు, లాభాలు అందిస్తుందన్నారు. ముఖ్యంగా వాహనాలు, నిత్యవసర వస్తువులు, విద్య,వైద్యం, ఇండ్లు నిర్మాణ సామాగ్రి, ఎలక్ట్రానిక్, వ్యవసాయ పని ముట్లు వంటి అనేక విభాగాలపై పన్ను రేట్లు తగ్గాయని పేర్కొన్నారు. పండుగ సీజన్ లో ఈ ధరల తగ్గింపు అనేది దేశ ప్రజలకు నరేంద్ర మోదీ అందించే కానుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జనగామ జిల్లా అధ్యక్షుడు రడపాక ప్రదీప్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సారయ్య, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కొలనుపాక శరత్ కుమార్,బూత్ అధ్యక్షుడు కుమ్మం సతీష్,కునూరు బూత్ అధ్యక్షుడు తీగారపు బుచయ్య,జఫర్గడ్ మండల కార్యదర్శి చిర్రబోయిన కవిత,జిల్లా నాయకులు వంగ వేణు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### - నల్లబెల్లి తహాశీల్దార్ ముప్పు కృష్ణ



నల్లబెల్లి, సెప్టెంబర్ 24, మేజర్ న్యూస్, సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని నల్లబెల్లి తహాశీల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. బుధవారం సుమంగళి పంక్షన్ హాల్ లో నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడారు. సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాలర్లకు చిక్కిన మొసలి పిల్ల...

### - గ్రామస్తుల సమాచారంతో స్పందించిన ఫారెస్ట్ అధికారి రవి కిరణ్

చెన్నారావుపేట సెప్టెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావు పేట మండలం పాపయ్యపేట గ్రామంలోని ఊర చెరువులో జాలరులు చేపలు పడుతుండగా చిన్న మొసలి పిల్ల చిక్కుకుంది. అది గమనించిన స్థానిక జాలరి ముత్యాల రాంబాబు బయటకు తీసి చూడగా మొసలి పిల్ల, దానిని గ్రామంలోకి తీసుకురావడంతో అది గమనించిన గ్రామస్తులు సంబంధిత జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫోన్ చేయగా, నర్సంపేట డివిజన్లో ఉన్న అధికారికి సమాచారం ఇచ్చారు, నర్సంపేట స్థానిక ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించి, స్థానిక జాలరి దగ్గర నుండి మొసలి పిల్లను స్వాధీనం చేసుకొని తీసుకెళ్లారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ రేంజ్ ఆఫీసర్, ఎఫ్ ఆర్ ఓ రవి కిరణ్, డివైఆర్ఓ సుధాకర్ , ఎఫ్ఎస్ఓ సరిత, యోగి బీట్ ఆఫీసర్, డ్రైవర్ శివ, గ్రామంలోని ముదిరాజ్ కుల పెద్ద మనుషులు హంస చంద్రయ్య ఉప్పరి కొమురయ్య ,తదితరులు పాల్గొన్నారు



